

# సూర్య

దినపత్రిక

www.suryaa.com

మహబూబ్‌నగర్ నాగర్‌కర్నూల్ జోగులాంబగద్వాల్ నారాయణపేట వనపర్తి

శుక్రవారం 10 అక్టోబరు 2025 పేజీలు 8


## మెడికల్ హబ్‌గా అభివృద్ధి

### - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్‌నగర్ సూర్యన్యూస్:** మహబూబ్నగర్ కార్పొరేషన్‌ను మెడికల్ హబ్‌గా అభివృద్ధి చేయనున్నామని ఎమ్మెల్యే యన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్ నగర్ నగరంలోని రాజేంద్రనగర్ లో గురువారం నూతనంగా ఏర్పాటు చేసిన సాయికిరణ్ ఎండోక్రైయిన్ అండ్ గ్యాస్ట్రో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌ను ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. అనుంతరం ఆయన మాట్లాడుతూ మహబూబ్‌నగర్ మెడికల్‌హబ్‌గా అభివృద్ధి కావడం సంతోషంగా ఉందన్నారు. మహబూబ్‌నగర్‌లో అన్ని రకాల అధునాతన సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయన్నారు. వైద్యుడు అంటే దేవుడితో సమానమని, ఎలాంటి పరిస్థితుల్లో రోగి ఆసుపత్రికి వచ్చినా నాణ్యమైన వైద్యం అందించి బ్రతికించే ప్రయత్నమే చేస్తారని అన్నారు. డాక్టర్ అంటే ప్రాణాలు నిలబెట్టే వారిగా చూడాలన్నారు. డాక్టర్లపై దాడి చేసి వారి మనోధైర్యాన్ని దెబ్బతీస్తే సహించేదిలేదని, చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ సందర్భంగా హాస్పిటల్ యాజమాన్యం ఎమ్మె ల్యేని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, డిసిసి ఉపాధ్యక్షులు సత్తూరు చంద్రకుమార్ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, పట్టణ కాంగ్రెస్

మిగతా 2లో



## క్రీడాకారిణి సన్మానించిన మంత్రి జూపల్లి కృష్ణారావు



**మక్తల్ సూర్య న్యూస్** తెలంగాణ రాష్ట్ర షూటింగ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 22 నుండి 24 వరకు మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురులో జరిగిన 44వ జూనియర్ రాష్ట్ర స్థాయి షూటింగ్ బాల్ పోటీలలో నారాయణపేట జిల్లా బాలికల జట్టు తరుపున ఆడి మూడో స్థానం పొందుటకు కృషిచేసిన నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం, నార్లాపూర్ గ్రామానికి చెందిన తల్లిదండ్రులు వెంకటస్వామి జ్యోతి నాల్గవ చిన్న కూతురు వి.దీపిక ప్రస్తుతము, మక్తల్ బాలికల గురుకుల కలాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతు రాష్ట్ర షూటింగ్ బాల్ ఉపాధ్యక్షుడు బి. గోపాలం దగ్గర మెరుగైన శిక్షణ పొంది, రాష్ట్రస్థాయి క్రీడల్లో 32 జిల్లాలు పాల్గొన్న జట్లతో పోటీపడి అసమాన క్రీడా నైపుణ్యతను ప్రదర్శించి మూడో స్థానం పొందినందుకు తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ,ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి ,దర్మతేజ సహకరం ఈ నెల 8న కొల్లాపూర్ మండల కేంద్రంలో జాతీయస్థాయి క్రీడలకు ఎంపికైన వి.దీపికను, కోచ్ విశ్రాంత పీఈటి బి.గోపాలమును ఘనంగా సన్మానించి అభినందించారు. జాతీయస్థాయి క్రీడలలో పాల్గొనుటకు వి.దీపికకు నగదు ఐదువేల రూపాయలు మంత్రివర్యులు అందించి, జాతీయ స్థాయి క్రీడల్లో రాణించాలని, క్రీడలకు పూర్తి సహకారం అందిస్తానని ఆయన తెలిపారు. అలాగే కొల్లాపూర్

మిగతా 2లో

## ఈవీఎం గోదాము తనిఖీ

### - భద్రత ఏర్పాట్లు, సిసి కెమెరాల పనితీరులను పరిశీలన
### - నాగర్‌కర్నూల్ జిల్లా ఎన్నికల అధికారి మరియు కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** జిల్లా కేంద్రంలోని మార్కెట్ యార్డులో గల ఈవీఎంలను భద్రపరిచిన గోదామును గురువారం విస్తృతంగా తనిఖీ చేశారు. ఎన్నికల ప్రక్రియలో ఈవీఎంల భద్రత అత్యంత ముఖ్యమని పేర్కొన్న ఆయన, గోదాములో అమలు చేస్తున్న భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరాల పనితీరు, యాక్సెస్ కంట్రోల్ వ్యవస్థలను సమీక్షించారు. కలెక్టర్ సాంకేతిక సిబ్బందితో మాట్లాడి, యంత్రాల నిర్వహణ విధానం, రికార్డు నిర్వహణ, రోజువారీ పర్యవేక్షణ చర్యలపై వివరాలు తెలుసుకున్నారు. ప్రతి నెలా ఈవీఎంలను క్రమం తప్పకుండా తనిఖీ చేయడం, భద్రతా పరికరాలు ఎల్లప్పుడూ సక్రమంగా పనిచేస్తున్నాయా అని నిర్ధారించుకోవడం అత్యవసరమని ఆయన పేర్కొన్నారు. గోదాములో ఎలాంటి లోపాలు లేకుండా పటిష్టమైన భద్రతా వ్యవస్థ ఉండాలని సూచిస్తూ, గోదాములో పనిచేస్తున్న సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. అవసరమైతే సీసీ కెమెరా రికార్డులను సమీక్షిస్తూ ఏవైనా సాంకేతిక సమస్యలు తలెత్తితే వెంటనే పరిష్కరించాలని సూచించారు. ఎన్నికల సామగ్రి భద్రతపై ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని స్పష్టం చేసిన కలెక్టర్, గోదాములో అగ్ని ప్రమాద నిరోధక పరికరాలు, విద్యుత్ సదుపాయాలు, రక్షణ గార్డుల విధులు వంటి అంశాలను కూడా పరిశీలించారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా కొనసాగేందుకు భద్రతా చర్యలు అత్యంత కీలకమని ఆయన పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ రవికుమార్, రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎండి హుస్సేన్, శివకృష్ణ సిబ్బంది తదితరులు ఉన్నారు.




## క్రీడాకారిణి సన్మానించిన మంత్రి జూపల్లి కృష్ణారావు

(మొదటిపేజీ తరువాయి)

ఎస్సై హర్శికేన్ తన చాంబర్లో అమ్మాయిని ఘనంగా సన్మానించి అభినందించారు. క్రీడలకు పూర్తి సహకారం అందిస్తానని ఆయన తెలిపారు. జాతీయస్థాయి జూనియర్ షూటింగ్ బాల్ క్రీడలకు ఎంపికైన మక్తల్ గురుకుల కళాశాల బాలిక వి. దీపికను, అందుకు కృషి చేసిన పీఈటి లావణ్యను, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ ఐలయ్య, ఉపాధ్యక్షుడు బి.గోపాలం, కళాశాల ప్రిన్సిపల్ మంజుల విద్యార్థులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక సహకారం అందించిన చందర్ నాయక్, రామన్ గౌడ్, మాల వెంకటస్వామి, మున్నూరు నిరంజన్, జగపతిరావు పాల్గొన్నారు.

## మెడికల్ హబ్‌గా అభివృద్ధి

(మొదటిపేజీ తరువాయి)

పార్టీ కార్యనిర్వహక అధ్యక్షులు అజ్మత్ అలి, ఐఎంఎ అధ్యక్షులు డాక్టర్ జె రాంమోహన్, డాక్టర్ సామ్యేల్, డాక్టర్ ప్రవీణ్ కుమార్, డాక్టర్ చైతన్య రెడ్డి, డాక్టర్ బి.సాయికిరణ్, డా.జె.తేజస్విని పాల్గొన్నారు.

●నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే.. నగరంలోని ఏఎస్ఎన్ ఫంక్షణాల్లో జరిగిన మహబూబ్ నగర్ నగరానికి చెందిన ప్రముఖ న్యాయవాది మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ స్వదేశ్ కుమార్తె వివాహం మహోత్సవానికి మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్, మూడ ,లైబ్రరీ, మార్కెట్ చైర్మన్లతో కలిసి పాల్గొని నూతన వధూవరులు చిరంజీవి సారా సిల్వియా, చిరంజీవి జేవియర్ లను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు.

●విద్యుత్తు ఘాతంతో మృతి చెందిన బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేతలి : మహబూబ్ నగర్ నగరంలో హబీబ్ నగర్లో 10 నెలల క్రితం స్థానిక అలీస్ మార్ట్ వద్ద విద్యుత్ ఘాతంతో మృతి చెందిన బాధిత కుటుంబానికి 4 లక్షల 50 వేల రూపాయల చెక్కు ను గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అజ్మత్ అలి, మాజీ మున్సిపల్ కౌన్సిలర్స్ సాదతుల్లా, మైబు మరియు విద్యుత్తు శాఖ అధికారులు పాల్గొన్నారు.

## అతి భారీ వర్షం



**నవాబుపేట్ సూర్య న్యూస్:** మండల కేంద్రం, మండల పరిధిలోని చెన్నారెడ్డిపల్లి, రుద్రారం పరిసర ప్రాంతాలలో గురువారం సాయంత్రం (చరిత్రలోనే అతి భారీ)రికార్డ్ స్థాయిలు భారీ వర్షం కురిసింది. దీంతో మండల కేంద్రంలోని తాళ్లవాగు పైనుండి, చెన్నారెడ్డిపల్లిలో వరద నీటితో రోడ్డు కోతకుగురై రైతులు, పశుపోషకులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. గ్రామంలోని నాయకులు, యువత ప్రధాన రోడ్డుపైకి వచ్చి పశువులను, ప్రయాణికులను జాగ్రత్తగా వరద నుండి దాటించే ప్రయత్నం చేశారు.రుద్రారం గ్రామంలోని ప్రజలు చరిత్రలో ఎన్నడు చూడని వర్షమని అన్నారు. గ్రామాన్ని వరద నీరు ముంచేత్తేసింది .దీంతో గ్రామంలోని ఇళ్లల్లోకి వరద నీరుచేరడంతో ఇళ్లల్లోని సామగ్రి మొత్తం తడిసిపోయి,ప్రజలను తీవ్ర ఇబ్బందికి గురిచేసింది.

## ఇద్దరు అదృశ్యం కేసు నమోదు





**కల్వకుర్తి సూర్య న్యూస్ :** కల్వకుర్తి పట్టణానికి చెందిన రేపాని శివకుమార్ (23) అనే యువకుడు, మండలంలోని రఘుపతి పేట గ్రామానికి చెందిన గుండూరు లక్ష్మమ్మ (50) అనే మహిళ అదృశ్యమైనట్లు ఎస్సై మాధవరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శివకుమార్ ఈనెల6న మధ్యాహ్నాం భోజనం చేసి ఇంటి నుండి వెళ్లి తిరిగి రాలేదని తెలిపారు. ఈ ఘటనపై తండ్రి రేపాని ఆంజనేయులు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు, అదేవిధంగా లక్ష్మమ్మ ఈనెల 5 వ తేదీన రఘుపతి పేట నుండి హైదరాబాద్ వెళ్లేందుకు ఆటోలో కల్వకుర్తికి వచ్చి ఆ రోజు నుండి ఇంటికి తిరిగి రాలేదని భర్త మల్లయ్య పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఇరువురి అదృశ్యంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మాధవరెడ్డి పేర్కొన్నారు. శివకుమార్, లక్ష్మమ్మ ఆచూకీ తెలిస్తే 8712657752 నెంబర్ కు ఫోన్ చేసి పోలీసులకు సమాచారం అందించాలని ఎస్సై మాధవరెడ్డి కోరారు.

# బహుజన సమాజ్ పార్టీనిర్మాత కాన్షిరాం వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు



**కొత్తకోట రూరల్ సూర్య న్యూస్:** కొత్తకోట పట్టణంలో బీసీ కుల సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ రాములు యాదవ్ ఆధ్వర్యంలో బహుజన సమాజ్ పార్టీ నిర్మాత కాన్సిరాం వర్ధంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కాన్షిరాం బహుజన సమాజ్ పార్టీ నిర్మాత చమార్ కులస్తులైన తేల్‌సింగ్, బిషన్‌సింగ్ కౌర్ లకు .మార్చి 15, 1934 పంజాబ్ రాష్ట్రంలో రోపార్ జిల్లా కావాస్‌పూర్ గ్రామంలోజన్మించాడు.జ్యోతిరావ్ పూలే, ఛత్రపతి సాహు మహరాజ్, పెరియార్ ఇ.వి. రామస్వామి నాయకర్, నారాయణ గురు, అంబేద్కర్ ల ప్రబోధాలను రాజ్యాధికారం వైపు నడిపి విజయాలు సాధించాడు. తన 31వ ఏటనే అంబేద్కర్ రచించిన 'కుల నిర్మూలన ' గ్రంథం ద్వారా ప్రేరేపితుడయ్యాడు. తన తల్లికి ముప్పై పేజీల ఉత్తరం రాస్తూ 'ఇక నుంచి నేను కుటుంబ బాంధవ్యాలను తెంచుకుంటున్నాను. నా కోసం మీరు వెతకవద్దు' అంటూ బయటికి వెళ్లి, చనిపోయే వరకు తిరిగి ఇంటికి వెళ్లలేదు.1984 ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి సందర్భంగా బహుజన్ సమాజ్ పార్టీని స్థాపించాడు. ఒక ఓటు–ఒక నోటు అనే నినాదంతో ప్రజల దగ్గరకు వెళ్లి వారిచ్చే డబ్బుతోనే ప్రచారం చేశాడు. కులాన్ని నిర్మూలిద్దాం–బహుజన సమాజాన్ని నిర్మిద్దాం అంటూ దేశవ్యాప్తంగా ఉద్యమం చేపట్టాడు. నువ్వు 85 శాతం ఉండగా 15 శాతం మీద ఎందుకు ఆధారపడతావు? నడువు పార్లమెంటు, అసెంబ్లీకి నడువు. నీ కాళ్లమీద నీవే నడువు అంటూ బహుజనులను ఉసిగొల్పాడు. ప్రభుత్వ భూమి అంటే ప్రజల భూమి. ప్రజల భూమి మీద ప్రజలకు హక్కులేదా అనేవాడు. కులాన్ని కులంతోనే జయించాలని కులాన్ని రాజకీయ ఆయుధంగా వాడుకున్నాడు. యూపిలోని చమార్లనే పునాదిగా చేసుకొని పంజాబ్, హర్యానా, ఢిల్లీ, కాశ్మీర్, బీహార్, మధ్యప్రదేశ్, ఉత్తర ప్రదేశ్‌లలో ఇతర కులాలను కలుపుకొని పార్టీని బలోపేతం చేశాడు. మాయావతిని ముఖ్యమంత్రిగా చేశాడు. 1984లో ప్రారంభమైన బిఎస్‌పి 1996 నాటికి జాతీయ పార్టీగా ఎదిగింది. 2006 అక్టోబరు 9న కాన్షీరాం మరణించాడు. ఈ కార్యక్రమంలో జెయం మీషేక్ బాసు బీచుపల్లి నాయుడు ఇజ్రాయిల్ కొత్త గంగాధర్ ముదిరాజ్ విజయ్ కుమార్ శివ శంకర్ యాదవ్ హెూటల్ కురుమూర్తి కె శ్రీనివాస్ జీ మహేష్ వికాస్ నసీర్ సతీష్ లక్ష్మయ్య బాబాయ్ షకీల్ సంద రామచంద్రి జగ్గన్న ముదిరాజ్ అమ్మపల్లి నరసింహ ప్రసాద్ గంగాధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# గద్వాల జిల్లాను మాదకద్రవ్య రహిత జిల్లాగా మార్చడమే మా లక్ష్యం

### - ఐజ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణయ్య



**ఐజ సూర్య న్యూస్ :** గద్వాల జిల్లాను మాదకద్రవ్య రహిత జిల్లాగా, మార్చడమే మా లక్ష్యం అన్నారు మహిళ శిశు వికలాంగుల వయోవృద్ధుల శాఖ మా దకద్రవ్యాల వినియోగం మరియు అక్రమ రవాణా నిర్మలకే ఐజ మండలం జూనియర్ కాలేజీలో అవగాహన సదస్సు మరియు కాంపిటీటివ్ ఎగ్జామ్స్ ఎస్సే రైటింగ్ ,డ్రాయింగ్ కాంపిటీషన్ పోటీలు, ప్రిన్సిపల్ మామ్లా నాయక్ నాయక్. కమ్యూనిటీ ఎడ్యుకేటర్ కృష్ణయ్య మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలు ,పొగాకు, గంజాయి, హీరోయిన్, కొకైన్, ఆల్మోజోమ్,అలవాటు పడి వారి భవిష్యత్తు ప్రమాదంలో నెట్టు వేయబడుతుందని, అదేవిధంగా సామాజిక మీ ఆరోగ్యం మీ సంపద డ్రగ్స్ నో చెప్పండి, మాదకద్రవ్యాల ఒక వ్యసనం ఉచ్చులో పడకండి, నిజమైన స్నేహితులు తమ స్నేహితులను మాదకద్రవ్యాల బారిన పడకుండగా కాపాడతాడు మాధ్యమాలు మరియు సామాజిక బాధ్యత వారి ప్రజల్లో చైతన్య ద్వారా గద్వాల జిల్లాను, గంజాయి రహిత జిల్లా మార్చే ప్రయత్నంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని, అదేవిధంగా వినియోగం. అక్రమ రవాణాకు దూరంగా ఉండాలి విద్యార్థులు యువత చెడుదారిన పోకుండా ప్రయత్నాలు చేసి డి అడిక్షన్ సెంటర్, కౌన్సిలింగ్ సేవలు ,చేయవలెను ప్రజల కోసం అవకాశాలు మత్తు పదార్థాలు నిర్మూలించడం ప్రతి ఒక్కరి బాధ్యత ఎవరైనా మత్తు పదార్థాలు వాడితే 100. 14446,1908 సమాచారం ఇవ్వాలని ఈ కార్యక్రమాలో ఫైనాన్షియల్ లిటరేచర్ నాగరాజ్ ,జాంగిర్, కృష్ణ వర్ధన్, శ్రీరామ్, సార్ ఇస్మాల్, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ టీచర్ మిద్దె కేశవులు మృతి శోకసంద్రంలో కుటుంబ సభ్యులు

### - నివాళులర్పించిన గ్రామ మాజీ సర్పంచ్ సత్యం, మండల ఎంఈఓ శ్రీనివాసరెడ్డి



**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్ :** మండల పరిధిలోని దేవుని తిరుమలపురం గ్రామానికి చెందిన ప్రభుత్వ టీచర్ మిద్దె కేశవులు (35) గురువారం అనారోగ్యంతో మృతి చెందారు. ఆయనకు భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. కేశవ్ మృతితో గ్రామంలో తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి. విద్య కేశవులు కోడేరు మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్నారు. గ్రామస్తులు ఆయన కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు. టీచర్ మృత్తో మండల ఎంఈఓ శ్రీనివాసులు కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ సంతాపాన్ని తెలిపారు, మండల యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘాలు నాయకులు నివాళులర్పించి సంతాపాన్ని తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ సహచర మిత్రుడు సంఘం లో చురుకుగా పనిచేసే కేశవులు మృతి చెందడం జీర్ణించుకోలేని విషయమని ఆవేదన వ్యక్తం చేశారు. యుటిఎఫ్ సంఘానికి తీరని లోటని తెలిపారు. మిద్దె కేశవులు మృతి పట్ల అన్ని ఉపాధ్యాయ సంఘాలు, గ్రామ మాజీ సర్పంచ్ సత్యం మృతదేహంపై మృతదేహంపై పూలమాల ఉంచి నివాళులర్పించారు అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. గ్రామ నాయకులు బంధువులు అశ్రు నాయినాల మధ్య కన్నీటి వీడ్కోలు పలికారు. కుటుంబ సభ్యుల రోదనతో గ్రామం పూర్తిగా విషాదంలో మునిగిపోయింది.

# జోగు కుల సంఘం తరుపున ఆర్థిక సహాయం అందజేత



**దామరగిద్ద సూర్యన్యూస్:** కర్ణాటక రాష్ట్రంలోని కోనాపూర్ గ్రామానికి చెందిన జోగిలక్ష్మి గత కొన్ని నెలలుగా అనారోగ్య సమస్యతో బాధపడి చనిపోవడం జరిగింది. ఇట్టి విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర జోగి కుల సంఘం హెల్పింగ్ హాండ్ ద్వారా జోగిరాజు, ఆమెకుమారుడు శ్యాముకు 5000/– రూపాయలు అందించడం జరిగింది. ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో తన సొంత గ్రామమైన లోకుర్తి లో కూడా అందరు సహకరిస్తే హెల్పింగ్ హ్యాండ్ ప్రారంభించి ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ప్రతి కుటుంబానికి అండగా ఉంటానని యువ నాయకుడు జోగి రాజు పిలుపునిచ్చారు. ఇట్టి కార్యక్రమంలో జోగి రాములు, యశోదమ్మ పాల్గొన్నారు.

# హైకోర్టులో స్టేను తీసుకొచ్చిన మాజీ ఉప సర్పంచ్ తరపు న్యాయవాది



**కోయిల్‌కొండా సూర్యన్యూస్ :** తెలంగాణ ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన లోకల్ బాడీ ఎన్నికల్లో ప్రభుత్వం ప్రకటించిన రిజర్వేషన్లను సవాలు చేస్తూ, హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు న్యాయవాది అంజలి రెడ్డి ద్వారా మండలంలో ఉన్న అయ్యవారిపల్లి గ్రామపంచాయతీకి చెందిన మాజీ ఉపసర్పంచ్ మోహన్ రెడ్డి వేశానని తెలిపారు. ఈ సందర్భంగా గురువారం సాయంత్రం మాజీఉప సర్పంచ్ మోహన్‌రెడ్డి మాట్లాడుతూ పిటిషన్ తరపు న్యాయవాది అంజలి ప్రతీక రెడ్డి కోర్టులో సవాల్ చేయడం జరిగిందన్నారు. జెడ్పిటిసి, ఎంపీటీసీ, సర్పంచులు, వార్డ్ మెంబర్లకు సంబంధించిన రిజర్వేషన్లు తప్పులు ఉన్నాయని తెలపడం పిటిషన్ దాఖలు చేశారని తెలిపారు. అదేవిధంగాఅందులోని అంశాలు (,1) 2011 ఎస్సీ ఎస్టీ ఉమ్మడి రిజర్వేషన్ మరియు జనాభాను లెక్కలను సవాలు చేస్తూ, (2) గ్రామ పంచాయతీలలో వార్డు నెంబర్లను ఎంపీడీవో ఆఫీసులో డ్రిప్పు పద్ధతిని సవాల చేస్తూ,(3) ఓపెన్ జనరల్ కేటగిరీకి రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన రిజర్వేషన్లను తప్పులను సవాలు చేస్తూ, పిటిషనర్ తరపు న్యాయవాది, హైకోర్టులో కేసును ఫైల్ చేయడం జరిగింది అని తెలిపారు. హైకోర్టులో న్యాయవాది అంజలి ప్రదీప్ రెడ్డి కృషి వల్ల కోర్టు స్టే వచ్చిందని తెలిపారు

# కేజీబీవీ విద్యార్థులకు పోషకాహారం పై అవగాహన సదస్సు



**ఉప్పునుంతల, సూర్యన్యూస్:** ఉప్పునుంతల మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో పోషణ మాసం సందర్భంగా పోషకాహారం పై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినులకు, కిశోర బాలికలకు సమతుల్య ఆహారం ప్రాముఖ్యత గురించి విపులంగా వివరించారు. ఐసీడీఎస్ సూపర్వైజర్ బిపాషా మాట్లాడుతూ శరీర వికాసం, ఆరోగ్యకరమైన జీవనానికి పోషకాహారం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. ప్రతిరోజు తీసుకునే ఆహారంలో ధాన్యాలు, పప్పులు,కూరగాయలు, పండ్లు తప్పనిసరిగా ఉండాలని సూచించారు.తదుపరి విద్యార్థినుల మధ్య "పోషకాహారం" అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. పోటీల్లో విజేతలకు మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులు ప్రదానం చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ బిపాషా ప్రధానోపాధ్యాయులు సైదా ,పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

## అంకిత భావంతో పనిచేయాలి
### - అకాడమిక్ ఆడిట్ డైరెక్టర్ డాక్టర్ చంద్ర కిరణ్



**మహబూబ్‌నగర్ పియూ సూర్యన్యూస్:** పాలమూరు యూనివర్సిటీ ప్రాంగణంలో ఎన్ఎస్ఎస్ 1,5 మరియు 7 యూనిట్ల ఆధ్వర్యంలో ఏడు రోజుల ప్రత్యేక క్యాంపు గురువారం తో రెండో రోజుకు చేరుకున్నదని అకాడమీ డైరెక్టర్ డా చంద్రకిరణ్ తెలిపారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు లైబ్రరీ పరిసర ప్రాంతాలలో చెత్తాచెదారం తొలగించి శుభ్రం చేశారు.ఈ కార్యక్రమను ఉద్దేశించి అకాడమీ ఆడిట్ సెల్ సంచాలకులు డాక్టర్ చంద్ర కిరణ్ మాట్లాడుతూ ,ప్రతి పనిని అంకితభావం తో చేయాలని, ప్రతిరోజు ఒక కొత్త విషయాన్ని నేర్చుకోవాలని, వ్యక్తి పరిపూర్ణ వికాసానికి జాతీయ సేవా పథకం ఒక గొప్ప సాధనంగా ఉపయోగపడుతుందని అన్నారు. కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ రవికుమార్, డాక్టర్ శివకుమార్ సింగ్, డాక్టర్ జ్ఞానేశ్వర్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ పాల్గొన్నారు.

## గొడుగు రాములుకు ఎల్ఓసి అందజేసిన కాంగ్రెస్ నాయకులు



**వనపర్తి రూరల్ సూర్య న్యూస్ :** వనపర్తి మండలం కడుకుంట్ల గ్రామంలో గొడుగు సవరయ్య కుమారుడు గొడుగు రాములుకు ఎమ్మెల్యే మెగా రెడ్డి సహకారంతో 1,25,000 రూపాయల ఎల్ఓసిని అందజేసిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రవి కిరణ్ ఈ కార్యక్రమంలో రాములు గౌడ్, బాలరాజు సాగర్, శ్రీనివాసులు సాగర్, తిరుపతయ్య, తదితరులు పాల్గొని అందజేశారు ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

## రోడ్డు వల్ల ప్రజల ఇబ్బందులు : స్పందించిన పోలీసులు



**కేటిదొడ్డి సూర్యన్యూస్:** వర్షాలకు మండలం పరిధిలోని మైలగడ్డ స్టేజ్ సమీపంలోగల ర్యాలం పాడు కాలువ ముందు ప్రధాన రోడ్డు గుంతలమయంగా మారి వాహనదారులు రోడ్డు ప్రమాదాలకు గురవతున్న నేపథ్యంలో గద్వాల సీఐటంగుటూరి శ్రీనివాస్ ఆదేశానుసారం కేటిదొడ్డి ఎస్ఐ బి.శ్రీనివాసులు ఆధ్వర్యంలో పోలీసులే స్వయంగా బాధ్యతతో మేము సైతం ప్రజాసేవలో ముందుంటామని మరో మారు నిరూపించుకుంటున్నారు. ట్రాక్టర్‌ల ద్వార మట్టి తెప్పించి గుంతలను పూడ్చి వేయడంతో వాహనాదారుల గద్వాల సీఐ టంగుటూరి శ్రీనివాస్ వారి సిబ్బంది పోలీసుల మీద ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.

# ఎస్సీ గురుకుల పార్ట్ టైం ఉద్యోగులపై ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం : ఎంఎస్ఎఫ్




**అచ్చంపేట అర్బన్ సూర్య న్యూస్:** ఎస్సీ గురుకుల పార్ట్ టైం ఉద్యోగులపై ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం వహిస్తుందని ఎంఎస్ఎఫ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బుక్కపురం మహేష్ అన్నారు గురువారం అచ్చంపేట పట్టణంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని ఎస్సీ గురుకులల్లో పనిచేస్తున్న సుమారు ఏడు వేల మంది పార్ట్ టైమ్ ఉద్యోగులు నాలుగు నెలలుగా వేతనాలు ఇవ్వడం లేదని వారికి వచ్చే చాలీ చాలని వేతనాలతో బ్రతుకువెళ్ళదీసే చిరుఉద్యోగులకు బ్రతుకు భారంఐపోయింది కుటుంబాలు పండగ పబ్బాలు లేకుండా పస్తులు ఉంటున్నారు బడికి వెళ్లి పాఠాలు చెప్పాలో, భార్య పిల్లల కడుపు ఎట్లా నింపాలో తెలియక ఇబ్బందులు పడుతున్నారు జీతాలు లేకుండా జీవనం సాగడం ఎంత భారమో ప్రభుత్వానికి విన్నావించినా కనికరించే నాధుడు లేడు, ఏంటి ఈ దుస్థితి ఎందుకు ప్రభుత్వం ఇంత నిర్లక్ష్యం? ఇది ఒక ఉద్దేశపూర్వక వివక్ష, ఎస్సీ గురుకుల వ్యవస్థను బలహీనపరచే కుట్రగా తీవ్రంగా ఖండిస్తున్నాం ఇతర ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకులల్లో ఉద్యోగుల వేతనాలు చెల్లించి, కేవలం ఎస్సీ గురుకుల పార్ట్ టైం ఉద్యోగులను పక్కన పెట్టడం వెనుక దాగిన దురుద్దేశం స్పష్టంగా బయటపడుతోంది ఇది పేద ఎస్సీ విద్యార్థుల మీద వివక్ష ఇది సామాజిక న్యాయాన్ని అవమానించే చర్య గురుకుల వ్యవస్థను బలహీనపరచే దుష్టయత్నం మంత్రులు, అధికారులు రాజకీయ వేదికలపై పరస్పర విమర్శలు చేసుకోవడానికి సమయం కేటాయిస్తూనే, తమ శాఖల్లో నెలల తరబడి వేతనాలు విడుదల చేయకపోవడం ఘోర పరిపాలనా వైఫల్యం. ఈ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా వేలాది కుటుంబాలు ఆకలితో తల్లడిల్లుతున్నాయి. మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ స్పష్టంగా చెబుతోంది ప్రభుత్వం వెంటనే స్పందించి, ఎస్సీ గురుకుల ఉద్యోగుల వేతనాలను తక్షణమే విడుదల చేయకపోతే మందకృష్ణ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనల కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు విద్యాసంస్థల వద్ద నిరసనలు ముఖ్యమంత్రి కార్యాలయం ముందు ధర్నాలు చేపట్టడానికీ వెనకాడబోమన్నారు కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఏడెల్లి ఆంజనేయులు, రాజు, శ్రీనాథ్, అంజి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు

# ఉపాధ్యాయ హక్కుల కాపాడటంలో తపస్ అగ్రగామి

### - వృత్తిపరమైన సేవల్లో తపస్ నిరంతర కృషి - మండల అధ్యక్షులు కృష్ణ, జిల్లా సమన్వయకర్త నర్సింగప్ప



**ఊట్కూర్ సూర్యన్యూస్:** ఉపాధ్యా యుల వృత్తి సమస్యల పరిష్కారంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) కీలకపాత్ర పోషిస్తోంది. ఉపాధ్యాయుల హక్కులు, వృత్తి అవసరాల కోసం ఎల్లప్పుడూ ముందుండి పనిచేస్తున్న ఈసంఘం సేవలను కొనియాడుతూ మండల అధ్యక్షుడు కృష్ణ, జిల్లా సమన్వయకర్త నర్సింగప్ప తెలిపారు. మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనంలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో వారు మాట్లాడారు.గత సంవత్సరం విధుల్లో చేరిన ఉపాధ్యాయులకు అవసరమైన సర్వీస్ బుక్స్‌ను ప్రింట్ చేయించి, రాయించి అందజేసిన సందర్భాన్ని వారు ప్రస్తావిస్తూ, ఉపాధ్యాయులుగా చేరిన నాటి నుంచి వృత్తి నిర్వహణ వరకు అన్ని దశల్లో తపస్ తాను సమర్పించిన సేవలు నిలకడగా కొనసాగిస్తోందని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు పాఠశాలలో స్వేచ్ఛగా బోధించేందుకు, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా వృత్తి సంబంధిత పనుల్లో తపస్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా మీడియా ఇన్‌చార్జి కిరణ్, మండల కార్యదర్శి గోపాల్, కోశాధికారి బన్నేష్, నాయకులు నర్సిములు, ఉపాధ్యాయులు శ్రీధర్, హాజీ బాబా, అశోక్, సోహైల్, మహేష్, మంజుల, రవళిక, శివాని, గోదావరి, స్వరూపారాణి తదితరులు పాల్గొన్నారు.

# రద్దీ ప్రదేశాల్లో, విద్యాసంస్థల వద్ద ఆకతాయిల పై, ప్రత్యేక దృష్టి సారింపు

### మహిళల, బాలికల భద్రత కై షీ టీమ్ బృందం నిరంతర నిఘా : జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు

**గద్వాల సూర్యన్యూస్:** జిల్లాలో మహిళల,బాలికల రక్షణకై పోలీస్ షీ టీమ్ ప్రత్యేక దృష్టి పెట్టి, ఆకతాయిలకు చెక్ పెడుతుందని, మహిళలు, బాలికలు ఎలాంటి వేధింపులకు గురైన నిర్భయంగా షీటీమ్ నంబర్ 8712670312 కు కాల్ చేసి సహాయం పొందాలని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు తెలిపారు. గత నెల షీ టీం పని తీరును జిల్లా ఎస్పీ ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మహిళలను, బాలికలను వేధిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. షీ టీమ్ ప్రత్యేకంగా రద్దీ ఎక్కువగా ఉండే ప్రదేశాలలో, స్కూల్స్, కాలేజ్ (విద్యాసంస్థల) వద్ద పబ్లిక్ ప్రదేశాలలో సంచరిస్తూ మహిళలను, బాలికలను వేధిస్తున్న వారిపై దృష్టి సారించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గడిచిన సెప్టెంబర్ నెలలో జిల్లా వ్యాప్తంగా షీ టీమ్ బృందం యువతులకు, విద్యార్థిని విద్యార్థులకు, పని స్థలాలలో మహిళలకు ప్రత్యేకంగా 13- అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, 93- హాట్‌స్పాట్ ల తనిఖీలు నిర్వహించడం జరిగిందని, అన్నారు. 02- పిటిషన్లు స్వీకరించి, 05 మందిని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని, 07- ఈ- పెట్టి కేసులు నమోదు చేసిందని, 05 కౌన్సిలింగ్ నిర్వహించిందని తెలిపారు. ఆపదకాల సమయంలో షీ టీమ్ ను సంప్రదించాలంటే 8712670312 నంబర్ కు ఫోన్ ద్వారా సంప్రదించాలన్నారు. షీ టీమ్ అవగాహన కార్యక్రమాలలో చైల్డ్ మ్యారేజ్, గుడ్ టచ్ మరియు బ్యాడ్ టచ్ లపై, ప్రస్తుతం మహిళల పట్ల జరుగు నేరాలపై, చట్టాలపై, సైబర్ నేరాలపై మానవ అక్రమ రవాణా పై, సెల్ఫ్ డిఫెన్స్, టీ- సేఫ్, డయల్ 100, సోషల్ మీడియాలలో జరుగు నేరాలపై అవగాహన కల్పిస్తూ యువతను చైతన్య పరచడం జరుగుతుందని తెలిపారు.

# బిఆర్ఎస్ పార్టీలో చేరిన వివిధ మండలాలకు చెందిన నాయకులు

### - పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు



**గద్వాల సూర్య న్యూస్:** గురువారం గద్వాల నియోజకవర్గం ధరూర్, గద్వాల, కె.టీ.దొడ్డి మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బిఆర్ఎస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా గద్వాల పట్టణంలోని వారి స్వగృహం నందు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు వారికి పార్టీ కండువా కప్పి,పార్టీలోకి ఆహ్వానించి, వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ఇచ్చిన హామీలకు ఆశపడి ప్రజలు మోసపోయారన్నారు .ఇంటికి వచ్చేకాంగ్రెస్ నాయకులను తమకున్న బాకీపై ప్రశ్నించేలా ప్రజలను చైతన్య పర్చాలన్నారు. కార్యకర్తలు, నాయకులు సమన్వయంతో కృషిచేసి ప్రతిఎంపీటీసీ, జడ్పీటీసీని గెలిపించుకోవాల న్నారు. కాంగ్రెస్ బాకీ కార్డును ప్రతిఇంటికి పంపిణీ చేయాలన్నారు. రాష్ట్రంలో స్థానిక ఎన్నికలు జరగొద్దని కాంగ్రెస్ చూస్తున్నదని, జరగాలని బీఆర్ఎస్ కోరుకుంటున్నదన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల వాతావరణం బీఆర్ఎస్ కు అనుకూలంగా ఉందని,శ్రేణులు కలిసికట్టుగా పనిచేయాలని బాసు హనుమంతు నాయుడు అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలిపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు జి.రాఘవేంద్ర రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, బీచుపల్లి, రాజా రెడ్డి, మోనేష్, వెంకటేష్ నాయుడు, సుభాష్ రెడ్డి, శ్రీరాములు ,జాంపల్లి భరత్ సింహారెడ్డి, గాజుల కృష్ణారెడ్డి, వెంకటేష్ యాదవ్, నక్క రవి, ప్రహ్లాద్, గోవిందు, స్వామి, నరసింహులు, మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సేవా పథకాన్ని ప్రారంభించిన కళాశాల ప్రిన్సిపల్




**అచ్చంపేట సూర్యన్యూస్:** అచ్చంపేట పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ బాలుర కళాశాలలో గురువారం జాతీయ సేవాపథకం శీతాకాల శిబిరాన్ని సాయినగర్ కాలనీలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి మరియు పాఠశాల ప్రధానాచార్యులు జీవన్ కుమార్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను ఉద్దేశించి సూచనలు సలహాలు చేశారు. అలాగే కళాశాల ప్రిన్సిపల్ సుహాసిని విద్యార్థులను ఉద్దేశించి సలహాలు సూచనలు చేశారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మహేశ్వర్ రెడ్డి, మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలుర అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల పై చర్చించిన కాత్యాయని



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్యన్యూస్:** నారాయణపేట జిల్లాలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలు జెడ్పిటిసి, ఎంపిటిసి సాధారణ ఎన్నికల పరిశీలకులు పీ.కాత్యాయని దేవి అధికారులతో చర్చించారు. గురువారం నారాయణపేట జిల్లాకు విచ్చేసిన సందర్భంగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఛాంబర్‌లో సమావేశమై స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై చర్చించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో ఆంజనేయ స్వామి విగ్రహ పునఃప్రతిష్ఠాపనకు సహాయం

### - బిజ్వార్‌లో గడ్డం ఆశమ్మ రూ.10 వేల సహాయం



**ఊట్కూర్ సూర్యన్యూస్:** మండల పరిధిలోని బిజ్వార్ గ్రామంలో శ్రీ వ్యాసరాయుల మహర్షిచే ప్రతిష్ఠించబడిన శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ పునః ప్రతిష్ఠాపన కార్యక్రమంలో భాగంగా భక్తి శ్రద్ధలతో గడ్డం ఆశమ్మ రూ. 10,000లను తన వంతు సహాయంగా ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు మహేష్ గౌడ్, సి.అశోక్, జి.శేఖర్‌లకు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా కమిటీసభ్యులు గడ్డం ఆశమ్మను శాలువాతో సత్కరించి అభినందించారు. కమిటీ సభ్యుడు మహేష్ గౌడ్ మాట్లాడుతూ, శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ పునః ప్రతిష్ఠాపనలో ప్రతి ఒక్క భక్తుడు తమకు సాధ్యమైనంత సహాయం అందించి ఈ పుణ్యకార్యానికి తోడ్పడాలి అని పిలుపునిచ్చారు.

## ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ జిల్లా సమావేశానికి హాజరు కావాలి

### - ఎమ్మెస్పి జిల్లా అధికార ప్రతినిధి చెల్లెపాటి రాజమౌళి పిలుపు



**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్:** నాగర్‌కర్నూలు జిల్లాలో మహాజన సోషలిస్ట్ పార్టీ, ఎమ్మార్పీఎస్ సంయుక్త జిల్లాసమావేశం శుక్రవారం నిర్వహిస్తున్నట్లు మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధికార ప్రతినిధి చెల్లెపాటి రాజమౌళి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి గ్రామ అధ్యక్షులు, కార్యదర్శులు, మండల అధ్యక్షులు, కార్యదర్శులు తప్పక హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయిపై జరిగిన సంఘటనపై ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ప్రకటించిన కార్యాచరణను అమలు చేయడం గురించి చర్చించనున్నట్లు రాజమౌళి తెలిపారు. మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకే ఈ జిల్లా సమావేశం నిర్వహించబడుతున్నదని ఆయన స్పష్టం చేశారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని మండలాల అధ్యక్షులు, కార్యదర్శులు, అలాగే గ్రామ స్థాయి నాయకులు ఈ సమావేశానికి తప్పక హాజరై పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# నేడు ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం

### - ఒత్తిడిని జయిస్తే విజయం మీదే
### - కౌన్సిలింగ్ ఇన్ సైకాలజీ
### - సుమ కవిత -7661807201



**మహబూబ్ నగర్ సూర్యన్యూస్ :** ప్రతి సంవత్సరం అక్టోబర్ 10 న ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని నిర్వహించుకుంటారు. మానసిక ఆరోగ్యం అంటే: మనసు, భావోద్వేగాలు, ఆలోచనలు, ఆత్మవిశ్వాసం, ఇతరులతో సంబంధాలు, ఆరోగ్యంగా ఉండటం. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం మానసిక ఆరోగ్యం అనగా "వ్యక్తి యొక్క మానసిక భావోద్వేగా సామాజిక సంక్షేమ స్థితి "అని నిర్వచించబడింది. ఇది ఒక వ్యక్తి ఆలోచనలు, భావాలు, ప్రవర్తనలు మరియు జీవిత ఒత్తిడి లను ఎదుర్కొనే ఉన్నత స్థాయిని సూచిస్తుంది. మానసిక ఆరోగ్యం సరిగా లేకపోవడం వల్ల వ్యక్తి సామాజిక ,వృత్తి మరియు వ్యక్తిగత జీవన నాణ్యతను ప్రభావితం చేస్తుంది. ఈ ప్రపంచ ఆరోగ్య దినోత్సవం జరుపుకోవడం ద్వారా మానసిక సమస్యలపై చెడు భావాలు తగ్గించి సహాయం అడగడానికి ప్రేరేపిస్తుంది. ఇది సమాజంలోని ప్రతి ఒక్కరూ మానసిక ఆరోగ్యం పరిరక్షణపై దృష్టి పెట్టేలా చేస్తుంది. ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం మానవుల జీవితాలలో మానసిక శాంతిని ,సంతోషాన్ని నిలబెట్టేందుకు అవసరమైన అవగాహనకు దారితీస్తుంది. ది థీమ్ ఫర్ 2025 వరల్డ్ హెల్త్ డే ఈస్ యాక్సెస్ టు సర్వీసెస్ మెంటల్ హెల్త్ ఇన్ క్యాటస్ట్రోఫ్స్ అండ్ ఎమర్జెన్సీస్. విపత్తుల సమయంలో మానసిక ఆరోగ్య సహాయం అందించడం మన బాధ్యత. మానసిక ఆరోగ్యం సరిగా లేకపోవడం వల్ల ఒత్తిడి భయము డిప్రెషన్ ఆందోళన వంటి సమస్యలు పెరుగుతాయి. మన మానసిక ఆరోగ్యమే మన బలం. మానసిక ఆరోగ్యమే మహాభాగ్యం. మానసిక ఆరోగ్యం ప్రతి ఒక్కరి బాధ్యత. మనసుని పరిరక్షించుకోవడం ప్రతి ఒక్కరి హక్కు. మానసిక ఆరోగ్యానికి ముఖ్యమైన సూచనలు ఒత్తిడిని సమర్థవంతంగా నిర్వహించడం ఆరోగ్యకరమైన నిద్రపోవడం సానుకూలంగా ఆలోచించడం భావోద్వేగాలను పాటించడం బలమైన సంబంధాలు మరి సామాజిక స్పృహ కలిగి ఉండడం శారీరక వ్యాయామం చేయడం ధ్యానం మరియు మైండ్ ఫుల్ నెస్‌ను పాటించడం ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం హాబీలకు సమయం కేటాయించడం శ్వాసకు సంబంధించిన వ్యాయామాలు పాటించడం ప్రతిరోజు గ్రాటిట్యూడ్ జర్నల్ రాయడం. మానసిక సమస్యలపై ఉన్న అపోహలను తొలగించి అవగాహన పెంచాలి. మానసిక వైద్యులను సంప్రదించి వారి సలహాలను సూచనలను ఎప్పటికప్పుడు పాటిస్తూ ఉండాలి. కుటుంబం మరియు స్నేహితులు మానసిక సమస్య ఉన్నవారికి తోడ్పాటును అందించాలి.

## కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డులను విడుదల చేసిన గద్వాల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు



**గద్వాల సూర్యన్యూస్:** గురువారం గద్వాల పట్టణంలోని తన స్వగృహం నందు కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డులను పార్టీ నాయకులతో కలిసి బాసు హనుమంతు నాయుడు విడుదల చేసి నాయకులు, కార్యకర్తలు పంపిణీ చేశారు. ఎన్నికల మ్యానిఫెస్టో అమలు చేస్తేనే కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓటు అడిగే హక్కు ఉందని బాసు హనుమంతు నాయుడు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాకీ కార్డులకు కాంగ్రెస్ నాయకులు జవాబు చెప్పాలని గ్రామాల ప్రజలు నిలదీయాలి అని బాసు హనుమంతు నాయుడు పిలుపునిచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,కాంగ్రెస్ నేతలు ప్రజలను మభ్యపెట్టి ఓట్లు దండుకునేందుకు గత ఎన్నికల్లో ప్రజలకు అనేక హామీలు ఇచ్చారన్నారు. ఎన్నికల్లో అడ్డగోలు హామీలిచ్చి అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రజలను వంచించిందన్నారు. దీంతో విసిగిపోయిన రాష్ట్ర ప్రజలు మళ్లీ కేసీఆర్ పాలన రావాలని కోరుకుంటున్నారని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రత్యక్షంగా సంతకాలు చేసి,అభయహస్తం కార్డు పేరిట ప్రతి ఇంటికీ అందించి నమ్మబలికి గెలిచాక హామీలను అమలు చేయడంలేదని, దీనిపై సీఎం రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో దొంగ హామీలు ఇవ్వడం, అధికారంలోకి వచ్చాక మర్చిపోవడం కాంగ్రెస్ కు పరిపాటిగా మారిందన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ శ్రీకారం చుట్టిన కాంగ్రెస్ మోసాల బాకీ కార్డు కార్యక్రమాన్ని గడపగడపకూ తీసుకువెళ్లి ప్రజలను చైతన్యపర్చాలని పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు జి. రాఘవేందర్ రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, బీచుపల్లి, రాజారెడ్డి, వెంకటేష్ నాయుడు, శేఖర్ నాయుడు, జాంపల్లి భరత్ సింహారెడ్డి,శ్రీరాములు, మహదేవప్ప,వీరేష్ గౌడ్, ప్రహ్లాద్, నక్కరవి, పుణ్యమూర్తి, ఎల్కూర్ నాగరాజు, నరసింహులు, వీరన్న, సుధాకర్, తిమ్మప్ప, సుంకన్న, ఆంజనేయులు మరియు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అలంపూర్ ఏపీఎం మార్థమ్మ, సిసి జయమ్మ పై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్‌కు సిఐటీయూ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేత



**అలంపూర్ సూర్యన్యూస్:** జోగులాంబ గద్వాల్ జిల్లా అలంపూర్ మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో ఏపియం, సీసీలుగా విధులు నిర్వహిస్తున్న మార్తమ్మ, జయమ్మ లపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ, తెలంగాణ ఐ.కె.పి వి.ఓ.ఏ ఉద్యోగుల సంఘం(సిఐటియు అనుబంధం)జిల్లా అధ్యక్షుడు డ్యామ్ అంజి డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు కు విఓఏ లు, ఎంఎస్ఓబి లతో కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అలంపూర్ మండల మహిళా సమాఖ్యలో ఏపిఎం,సీసీలుగా విధులు నిర్వహిస్తున్న మార్తమ్మ, జయమ్మలు వివోఏలు ఎంఎస్ఓబిలను వేధిస్తూ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. ఏపియం పర్మిషన్ లేనిదే కార్యాలయానికి రాకూడదని అనుమతి తీసుకుని కార్యాలయంలోకి రావాలని, గ్రామాలకు వచ్చిన సందర్భంగా ప్రత్యేక వాహనం తీసుకొని రావాలని ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలని, సీసీలకు సన్మానాలు చేయడం కోసం డబ్బులు, చీరలు ఇవ్వాలని, ఇతర బహుమతులు తీసుకురావాలని,మహిళా సంఘం పేరు మీద కాకుండా వివోఏల పేరు మీద చెక్కులు రాయాలని, మార్కెటింగ్ నుంచి వచ్చిన కమిషన్ ఎంఎస్సీలో వేయాలని, తమ బంధువులకు అనారోగ్యంగా ఉందని మహిళా సంఘం నుంచి డబ్బులు డ్రా చేయాలని, డిగ్రీ, బీఈడీ వంటి ఉన్నత చదువులు చదివిన విఓఏ లను తీసివేస్తామని అంటూ అనేక పద్ధతులలో నిరంతరం ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు. ఎంఎస్ఓబి లను సైతం బ్యాంకర్ల ముందు అవమానిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా మహిళా సమాఖ్య పనులను చేయిస్తున్నారని ఎవరైనా ఈ ఆర్థిక, అధికార దర్పానికి వ్యతిరేకంగా మాట్లాడితే మిమ్మల్ని ఉద్యోగాలనుండి తీసేస్తామని, గ్రేడింగ్ చేయకుండా చేస్తామని,5000 రూపాయలు తీసుకునే మీరు 70000 తీసుకునే నన్ను ప్రశ్నించే హక్కు ఎక్కడిదని బెదిరిస్తున్నారని, ఇలాగే ప్రశ్నిస్తే మీ పేర్ల మీద ఆత్మహత్య చేసుకుంటామని బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్త్రీ,పురుష తేడా లేకుండా తీవ్ర, అసభ్య పదజాలంతో వ్యక్తిగతంగా దూషిస్తూ అవమానాలకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏపీఎం మార్తమ్మ సీసీ జయమ్మ లపై సమగ్ర విచారణ జరిపి శాఖాపరమైన చర్యలు తీసుకొని వేధింపులు అరికట్టాలని, మరొకసారి ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు ప్రభావతి,మండల సమాఖ్య అధ్యక్షురాలు శాలమ్మ విఓఏ లు ఆధాకర్, లక్ష్మి,రాధ,భూలక్ష్మి గంగన్న, లావణ్య, సీతమ్మ, గురు, ఫార్జానా, రియాజ్ బేగం, మంజుల, నరసింహ, జానకి రాముడు గద్వాల మండల అధ్యక్షుడు తిమ్మప్ప, సహాయ కార్యదర్శి వెంకటరామయ్య పాల్గొన్నారు.

## చేగువేరా స్ఫూర్తితో ప్రజా సమస్యలపై పోరాడాలి : సిపిఐ



**వనపర్తి టౌన్ సూర్యన్యూస్:** ప్రపంచ విప్లవ యోధుడు సోషలిస్టు సమాజం కోసం పోరాడి ప్రాణాలర్పించిన చేగువేరా స్ఫూర్తితో సిపిఐ నేతలు కార్యకర్తలు ప్రజలు ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాడాలని సిపిఐ జిల్లా కార్యదర్శి విజయరాములు కోరారు. వనపర్తి సిపిఐ ఆఫీస్ లో చేగువేరా 58వ వర్ధంతి సిపిఐ పట్టణ కమిటీ కార్యదర్శి రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మాట్లాడుతూ డాక్టర్‌గా మంత్రిగా విప్లవకారుడిగా ఆయన పోరాటం చిరస్మరణీయమన్నారు. ప్రజా పోరాటంలో ఆయన ప్రాణాలు కోల్పోయిన ప్రజల గుండెల్లో చిరస్మరణీయ స్థానం సాధించారని, ఆయన సోషలిస్టు సమాజ ఆశయసాధనకోసం పనిచేయాలన్నారు. చేగువేరాకు ప్రపంచవ్యా ప్తంగా అభిమానులు ఇప్పటికీ ఉన్నారంటే ప్రజల కోసం ఆయన సాగించిన పోరాటం చేసిన త్యాగాలే కారణమన్నారు. ఆస్ఫూర్తితో అందరం పని చేయాలన్నారు. ఏఐటయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీరామ్ సిపిఐ వనపర్తి పట్టణ కార్యదర్శి రమేష్ సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ భువన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు చిన్న కురుమయ్య, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పృథ్వీనాథం, జిల్లా నేతలు జ్యోతి రూప సుప్రియ సిపిఐ నేతలు అంజి కుర్మయ్య పాల్గొన్నారు.

## బీజేపీ పార్టీలోకి భారీగా చేరికలు



**రాజోలి సూర్య న్యూస్:** రాజోలి మండల కేంద్రములో తుమ్మెల్ల గ్రామంలో బీజేపీ జోగుళాంబ గద్వాల్ జిల్లా అద్యక్షుడు రామంజనేయులు ఆద్వర్యంలో పార్టీలోచేరారు ఈ సంధర్బంగా అద్యక్షుడు మాట్లాడుతూ కేంద్రంలోని బిజేపి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ది చూసి అందరూ బీజేపీ పార్టి వైపు చూస్తున్నారు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో జడ్పీటీసీ ఎంపీటీసీ స్థానాలను కైవసం చేసుకోవడమే లక్ష్యంగాపని చేయాలని కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు మరియు కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు తరువాత కొత్తగా చేరినవారికి కండువా కప్పి పార్టలోకి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ అధ్యక్షుడు కె రామచంద్రారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు సంజీవరెడ్డి.మధుసూదన్ గౌడ్ రాజగోపాల్. నర్సింహులు మండల అధ్యక్షుడు కె శశి ప్రధాన కార్యదర్శులు గోవిందరాజులు. తిరుపతి రాజేష్ అడవిశ్వామి వినోద్ మండల కార్యకర్తలు తదితరులున్నారు.

## రేపు వరంగల్లో సీనియర్ సౌత్ జోన్ ఖో -ఖో ఎంపికలు

**పాలమూరు సూర్య న్యూస్:** ఈనెల 11న వరంగల్ జిల్లాలోని హనుమకొండ స్టేడియంలో సీనియర్ మహిళా, పురుషుల విభాగాల్లో సౌత్ జోన్ ఖో-ఖో ఎంపికలు నిర్వహించనున్నట్టు జిల్లా ఖో-ఖో అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఒబేదుల్లా కొత్వాల్,విలియమ్స్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. క్రీడల్లో పాల్గొనాలనుకునే ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా లోని ప్రతిభగల ఖో-ఖో క్రీడాకారులు 9985904158 నెంబర్ ను సంప్రదించాలని ప్రకటనలో తెలిపారు. జిల్లా నుండి ఐదు మంది మహిళలు ఐదు మంది పురుషులకు మాత్రమే అవకాశం ఉంటుందని ప్రకటనలో పేర్కొన్నారు.

## ఎంపిటిసి అభ్యర్థిగా మాజీ ఉప సర్పంచ్ వీరేష్ గౌడు



**మల్దకల్ సూర్య న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలంలో జరిగే ఎంపిటిసి ఎన్నికలు ఉత్కంఠ భరితంగా మారుతున్నాయి. ఎంపీపీ స్థానం,బీసీ మహిళ రిజర్వ్ కావడంతో తాటికుంట గ్రామంలో ఎంపిటిసి జనరల్‌గా గట్టి పోటీ నెలకొంది. ఈ నేపథ్యంలో విద్యావంతుడు, మాజీ ఉపసర్పంచ్ విరేష్ గౌడ్ వైపు ప్రజలు పెద్ద ఎత్తున ముగ్గు చూపుతున్నాయి. బిఆర్ఎస్ పార్టీ గద్వాల నియోజకవర్గం ఇన్చార్జి బాసు హనుమంతు నాయుడు ఆదేశాల మేరకు తాటికుంట గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ వీరేశ్ గౌడు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా ఎంపీటీసీ పోటీ చేస్తున్నట్టు సమాచారం.

# 12న ప్రపంచ కీళ్ల నొప్పుల దినోత్సవం

- ఉదయం ఉమ్మడి నడక
- తెలంగాణ ఆర్థోపెడిక్ సర్జన్స్ అసోసియేషన్ సమావేశాలు
- కీళ్ల వైద్య నిపుణులచే లైవ్ ఆపరేషన్
- రోగి ప్రశ్నిస్తేనే వైద్యంలో నాణ్యత
- ఎస్వీఎస్‌లో అధునాతన సదుపాయాలతో అన్ని రకాల ఆపరేషన్లు
- చైర్మన్ డాక్టర్ కేజే రెడ్డి




**పాలమూరు సూర్యన్యూస్:** ఈనెల 12న ఆదివారం ప్రపంచ కీళ్ల నొప్పుల దినోత్సవం ఘనంగా నిర్వహించనున్నామని ఎస్వీఎస్ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ కేజే రెడ్డి అన్నారు. గురువారం ఎస్వీఎస్ హాస్పిటల్ సెమినార్ హాల్లో రెసిడెంట్ డైరెక్టర్ రామ్ రెడ్డి, ఆర్థోపెడిక్ వైద్యులతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కీళ్ల నొప్పులపై అవగాహన కోసం నగరంలోని పద్మావతి కాలనీ కృష్ణ టెంపుల్ కమాన్ నుండి ఎస్వీఎస్ హాస్పిటల్ వరకు (జెయింట్ వాక్ ఫర్ హెల్తీ జాయింట్స్ ) "ఆరోగ్యమైన కీళ్ళ కోసం- ఉమ్మడి నడక " చేపడుతున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 400 మంది వైద్యులు, విదేశాలకు చెందిన 70 మంది ఉపాధ్యాయులు పాల్గొననున్న తెలంగాణ ఆర్థోపెడిక్ సర్జన్స్ అసోసియేషన్ రాష్ట్ర సమావేశాలకు ఎస్వీఎస్ హాస్పిటల్ మెడికల్ కాలేజ్ ఆడిటోరియం వేదిక కానుంది అన్నారు. అహ్మదాబాద్‌కు చెందిన వైద్య బృందం చేత నూతన వైద్యులకు అవగాహన కలిగించేందుకు తుంటి ఎముక శాస్త్ర చికిత్స ప్రత్యక్ష ప్రసారం ఉంటుందన్నారు. పునరావృత శాస్త్ర చికిత్సలు, మోకాళ్ళ శాస్త్ర చికిత్సల వైఫల్యం ట్రామా ,స్పోర్ట్స్ ఇంజనీర్స్, వెన్నెముక చికిత్స,చిన్నపిల్లల ఆపరేషన్ల వైఫల్యం 5 అంశాలు పట్ల ఎక్స్ -రే వీడియోల ద్వారా చర్చించనున్నట్లు తెలిపారు. రోజురోజుకు కీళ్ల నొప్పుల సమస్యలు పెరిగిపోతున్నాయని, దేశంలో 8 కోట్ల మంది ప్రజలు కీళ్ల నొప్పుల సమస్యకు గురవడం ఆందోళన కలిగించే విషయమన్నారు. కీళ్ల నొప్పులకు అందుబాటులో ఉన్న సాంకేతిక వైద్య పరిజ్ఞానం, అవగాహన, జాగ్రత్తల పై సాధారణ ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందన్నారు. వైద్యం, శాస్త్ర చికిత్సఫలితాలు రోగి చర్చించి,ప్రశ్నించినప్పుడే వైద్య రంగంలో నాణ్యత పెరుగుతుందని, యూరప్, అమెరికా అందుకు ఉదాహరణ అన్నారు. తమ ఆసుపత్రిలో సిటీ సర్జన్స్, మెడికవర్ ఆసుపత్రి వైద్యుల చేత 24 గంటలు గుండె వైద్య చికిత్సలు, డెక్సా స్కాన్, అధునాతన ఎంఆర్ఐ స్కానింగ్ సౌకర్యాలతో, ఇన్సూరెన్స్ సదుపాయంతో అన్ని రకాల ఆపరేషన్లకు అధునాతన వైద్య సేవలు అందిస్తున్నామని వివరించారు. తక్కువ ఖర్చుతోనే ఆధునిక వైద్యసేవలు పొందే అవకాశాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో ఆర్థోపెడిక్ వైద్యులు జయ రాంరెడ్డి, రవితేజ, శ్రీధర్, ఇతర వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు.

# కాన్సిరాం వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన బీసీ కులాల ఐక్యవేదిక



**మదనాపురం సూర్య న్యూస్ :** మదనాపురం మండలంలో బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు మాన్యవర్ కాన్సిరాం వర్ధంతి వేడుకలు నిర్వహించగా ఈ యొక్క కార్యక్రమానికి గౌనికాడి రాముల యాదవ్ బీసీ కులాల ఐక్యవేదిక కన్వీనర్ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ మనమెంతో మనకంత నినాదంతో నూటికి 85 శాతం ఉన్న మనకు రాజ్యాధికారంలో వాటా కావాలనే నినాదంతో దేశంలోని అనేక రాష్ట్రాలను పర్యటిస్తూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఓటర్లను చైతన్యం చేస్తూ తన జీవితాన్ని ప్రజలకు అంకితం ఇస్తూ బహుజన సమాజం రాజస్థాపనల్లో ముఖ్య పాత్ర పోషించి ఎంతోమంది పార్లమెంటు అసెంబ్లీకి పంపించి చరిత్ర సృష్టించారని మహనీయుల ఆశయ సాధన లక్ష్యంగా కాన్షిరం పనిచేశారని ఆయన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో కురుమతి కుర్మయ్య మాజీ ఎంపిటీసీ, అంజి యాదవ్ గోపాన్ పల్లి మాజీ సర్పంచ్ ,విజయ్ కుమార్ ,శివ శంకర్ యాదవ్, డి లక్ష్మయ్య, రవి కుమార్, వెంకటస్వామి, అంజి ముదిరాజ్ ,వివిధ కుల సంఘాల నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను సందర్శించిన కలెక్టర్

### - జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా రాష్ట్ర ఎన్నికల కమిషన్ విడుదల చేసిన షెడ్యూల్ ను అనుసరి స్తూ నారాయణ పేట జిల్లాలో తొలి విడత ఎం.పీ.టీ.సీ, జెడ్.పీ.టీ.సీ స్థానాలకు రిటర్నింగ్ అధికారులు గురువారం నోటిఫికేషన్ లు జారీ చేసి, నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. నారాయణపేట జిల్లా పరిధిలోని 8 మండలాలు దామరగిద్ద, నారాయణ పేట, ధన్వాడ, మరికల్, కోస్గి, కొత్తపల్లి, గుండుమల్, మద్దూరు జెడ్పీటీసీ స్థానాలతో పాటు, పై మండలాల పరిధిలోని 82 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేశారు. ఈ నేపథ్యంలో నారాయణపేట ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటుచేసిన జెడ్పీటీసీ, నారాయణపేట క్లస్టర్ పరిధిలోని పేరపళ్ళ, సింగారం, బైరంకొండ ఎంపీటీసీ నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను, అలాగే నారాయణ పేట మండలం జాజాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జాజాపూర్- 1,జాజాపూర్ - 2, శేర్నపల్లి ఎంపీటీసీ నామినేషన్ కేంద్రాలు, అలాగే దామరగిద్ద మండల కేంద్రంలోని జెడ్పీటీసీ, క్లస్టర్ పరిధిలోని ఎంపీటీసీ స్థానాల నామినేషన్ కేంద్రాలను ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తా పట్నాయక్ గురువారం ఆకస్మికంగా సందర్శించి, అందుబాటులో ఉన్న సదుపాయాలు, అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశారా అని పరిశీలించారు. హెల్ప్ డెస్క్, వీడియోగ్రఫీ, పోలీస్ బందోబస్తు తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, సపోర్టింగ్ స్టాఫ్ సరిపడా ఉన్నారా అని ఆరా తీశారు. నోటీసు బోర్డులపై నోటిఫికేషన్ పత్రాలను ప్రదర్శించారా? లేదా అని తనిఖీ చేశారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా నామినేషన్ల ప్రక్రియను నిర్వహించాలని, నామినేషన్ దరఖాస్తు ఫారాలు తీసుకున్న వారి వివరాలను కూడా రిజిస్టర్‌లో నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. దాఖలైన నామినేషన్లకు సంబంధించిన అఫిడవిట్ లను ఏ రోజుకు ఆ రోజు నోటీసు బోర్డులపై ప్రదర్శిస్తూ, జిల్లా కేంద్రానికి సకాలంలో రిపోర్టులు పంపించాలని ఆర్.ఓలను ఆదేశించారు. ప్రతి నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని, నామినేషన్ పత్రాలు దాఖలు చేసే విషయంలో అభ్యర్థులకు అవసరమైన సహకారం అందించాలని తెలిపారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎలాంటి సందేహాలు ఉన్నా, పై అధికారులను సంప్రదించాలని సూచించారు.

## నేటి బంద్‌ను విజయవంతం చేయండి

**- బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి**

**- ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు మోడల శ్రీనివాస్ సాగర్**



**మహబూబ్‌నగర్ సూర్యన్యూస్:** కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలుతోనే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్తామని ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో ముందుకు వెళ్లకుండా వివిధ రకాలుగా అడ్డంకులు సృష్టించి రిజర్వేషన్ అమలు కాకుండా రెడ్డి జాగృతి వాళ్ల చే పిటిషన్లు వేయించి స్థానిక సంస్థల ఎన్నికలు జరగకుండా కోర్టులో పిటిషన్లు వేసి 42 శాతం రిజర్వేషన్ అమలు కాకుండా హైకోర్టు నుండి స్టే రావడానికి కారకులైన కాంగ్రెస్ పార్టీ వైఖరిని నిరసిస్తూ నేడు బంద్ కు పిలుపునిస్తున్నట్లు బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి మరియు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ సాగర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని వ్యాపార సముదాయాలు, సినిమాహాలు, విద్యాసంస్థలు స్వచ్ఛందంగా మూసివేసి బీసీల బందుకు సహకరించాలని అలాగే అన్నిపార్టీలలో ఉన్న బీసీ నాయకులు, కుల సంఘ నాయకులు, ప్రతినిధులు, విద్యార్థి సంఘ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు స్వచ్ఛందంగా బంద్ లో పాల్గొని బీసీ ల 42% బిల్లుకు మద్దతు తెలపాలని ఆయన కోరారు.

## బ్యాంకు లావాదేవీలకు వచ్చే ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : సిఐ శివశంకర్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్యన్యూస్:** నారాయణపేట జిల్లా కేంద్రంలోని వివిధ బ్యాంకుల వద్ద నారాయణపేట సీఐ శివశంకర్, ఎస్ఐ వెంకటేశ్వర్లులు కలిసిబ్యాంక్‌ల వద్ద ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంక్ పరిసరాల్లో భద్రతా ఏర్పాట్లు పరిశీలించి, బ్యాంక్ కస్టమర్లకు పలు భద్రత పరమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా సీఐ శివశంకర్ మాట్లాడుతూ బ్యాంక్‌లలో డబ్బు జమ, డ్రా చేసుకునే సమయంలో అపరిచితుల సహాయం తీసుకోవద్దు. మీ వ్యక్తిగత వివరాలు, ఓటిపి, ఏ టి ఎం పిన్ నంబర్లు ఎవరికీ చెప్పొద్దు అని అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే లోకల్ పోలీసులకు సమాచారం ఇవ్వాలని అని సూచించారు. ఎస్ఐ వెంకటేశ్వర్లు గారు బ్యాంక్ సిబ్బందికి సీసీ కెమెరాలు సరిగా పనిచేస్తున్నాయా లేదా నిర్ధారించుకోవాలని, బ్యాంకుల వద్ద సెక్యూరిటీ భద్రతా గార్డులు అప్రమత్తంగా ఉండాలని, అందర్నీ నిశితంగా గమనిస్తూ ఉండాలని తెలిపారు. ప్రజలు సైబర్ నేరాలు, బ్యాంక్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు ఏవైనా అనుమానాస్పద సంఘటనలు గమనించిన వెంటనే 100 కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని సీఐ ప్రజలను కోరారు.

## మహిళా అదృశ్యం కేసు నమోదు : ఎస్సై బి నరేష్



**తెలకపల్లి సూర్యన్యూస్ :** తెలకపల్లి మండల పరిధిలోని కమ్మారెడ్డిపల్లి గ్రామానికి చెందిన భావండ్లపల్లి.సువర్ణ భర్త ఆంజనేయులు, వయస్సు: 40 సంవత్సరాలు, కులం: వృత్తి:కూలీ, అను ఆమె తేదీ:07/10/2025 నాడు రాత్రి అందాజ 7:00 గంటలకు సంసార విషయంలో తన భర్త ఆంజనేయులుతో గొడవపడి మరుసటి రోజు తేదీ:08/10/2025 నాడు ఉదయంఅందాజ 09:00 గంటలకు తమ గ్రామస్తులతో కలిసి కూలి పనికి ఆటోలో వెళ్లి తిరిగి సాయంత్రం ఆటోలో వచ్చి తమ గ్రామంలో దిగి కూలి వాళ్లతో పని ఉంది మళ్ళీ వస్తానని చెప్పి తిరిగి ఇంటికి రాకపోయేసరికి ఆ రోజు నుంచి ఎంత వెతికినా ఆమె ఆచూకీ ఈరోజు వరకు ఎక్కడ లభించలేదని ఆమె కొడుకు భావండ్లపల్లి. చందు ఈరోజు వచ్చి ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడమైనది

## ఎంపీటీసీ స్థానానికి ఒక నామినేషన్ దాఖలు

**కల్వకుర్తి సూర్య న్యూస్.** మండల పరిధిలోని ఎల్లికల్ ఎంపీటీసీ స్థానానికి ఎల్లికల్ గ్రామానికి చెందిన స్వతంత్ర అభ్యర్థి పబ్బతి రాములు గురువారం నామినేషన్ దాఖలు చేసినట్లు ఎంపీడీవో వెంకట్రాములు తెలిపారు. నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థులు కుల ధృవీకరణ పత్రము అందుబాటులో లేకపోతే నామినేషన్ ఫారం లోనే గజిటెడ్ అధికారి తో సంతకం చేసి సమర్పించిన అట్టి నామినేషన్ ఫారం కూడా చెల్లుబాటు అవుతుందని ఎంపీడీవో వెంకట్రాములు తెలిపారు. ఈ విషయాన్ని అభ్యర్థులు గమనించాలని కోరారు.

# సిపిఎం అభ్యర్థులను గెలిపించండి

**- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్ధ పర్వతాలు**



**కల్వకుర్తి సూర్యన్యూస్:** స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్ద%శ% పర్వతాలు అన్నారు. గురువారం పట్టణంలోని సీపీఎం పార్టీ కార్యాలయంలో కల్వకుర్తి రెవెన్యూ డివిజన్ ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి. ఆంజనేయులు అధ్యక్షతన జరిగింది. ఈసమావేశానికి ముఖ్యఅతిథిగా వర్ధం పర్వతాలు హాజరై మాట్లాడారు. పార్టీ శాఖ ఉన్న ప్రతి గ్రామంలో ఎంపిటిసి, సర్పంచి, వార్డ్ మెంబర్లు, జడ్పిటిసి లకు పోటీ చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతున్న సిపిఎం ను ప్రజలు ఆదరించాలని పర్వతాలు కోరారు. డబ్బు మద్యం ప్రభావం చూపుతున్న నేటి సమాజంలో డబ్బు కోసం ఆశపడితే ప్రజా సమస్యలు మరింత పెరిగిపోతాయని తద్వారా ప్రజలకు చాలా నష్టం జరుగుతుందని తెలిపారు. ఓటర్లు ప్రలోభాలకు లోను కాకుండా ప్రజల కోసం పనిచేస్తున్న సీపీఎం అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలన్నారు. దేశంలో రాష్ట్రంలో సామాజిక న్యాయం, ఆర్థిక దోపిడి పోవాలంటే వామపక్షాలను అధికారంలోకి తేవడం తప్ప మరో మార్గం లేదన్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు చింత ఆంజనేయులు, జిల్లా కమిటీ సభ్యులు పులిజాల పరుశరాములు, బండపల్లి బాలస్వామి, శివ రాములు, టి. కిషోర్, చెన్నయ్య, మండల నాయకులు ఎన్.బాలయ్య, పరమేష్, వెంకటేష్, గౌతమ్, బక్కయ్య, లక్పతి, ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షులు రామార్జున్ తదితరులు ఉన్నారు.

# నామినేషన్ల ప్రక్రియను సజావుగా నిర్వహించాలి

**- ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలి**

**- స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్ల పరిశీలన**

**- జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ బాదావత్ సంతోష్**



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** నాగర్ కర్నూల్ జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన 10 జడ్పీటీసీ, 115 ఎంపీటీసీ స్థానాలకు నామినేషన్ ప్రక్రియ నోటీస్ విడుదల చేసినట్లు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. గురువారం ఉదయం జిల్లా ఎన్నికల అథారిటీ, కలెక్టర్ బాదావత్ సంతోష్ వెల్దండ మండల ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జడ్పీటీసీ ఆర్. ఓ కార్యాలయాన్ని, వెల్దండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మరియు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన వెల్దండ మండల పరిధిలోని 11 ఎంపీటీసీ స్థానాలకు సంబంధించిన వెల్దండ 1, వెల్దండ 2, కోట్ర, చెదురుపల్లి, కుప్పగండ్ల, అజలాపూర్, చౌదర్పల్లి, రాచూరు, పోతేపల్లి, అచలాపురం, బొల్లంపల్లి, చెరుకూరు, ఎంపీటీసీ ఆర్.ఒఆర్ఓ కార్యాలయాలను సందర్శించి ఏర్పాట్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మొదటి విడతలో ఎన్నికలు నిర్వహించాల్సిన 10 జడ్పీటీసీ, 115 ఎంపీటీసీ స్థానాలకు అక్టోబర్ 23న ఎన్నికలు నిర్వహించబడతాయని కలెక్టర్ తెలిపారు. బిజినపల్లి, నాగర్ కర్నూల్, తిమ్మాజిపేట, తాడూరు, తెలకపల్లి, కల్వకుర్తి, ఊరుకొండ, వెల్దండ, వంగూరు, చారకొండ ప్రాంతాల 10 జడ్పీటీసీ స్థానాలకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి అయ్యాయని వివరించారు. ఎన్నికల్లో పోటీ చేసేందుకు అభ్యర్థులు నామినేషన్లు వేసేందుకు నోటిఫికేషన్ విడుదల చేయబడింది. అక్టోబర్ 9 నుండి 11 వరకు ఉదయం 10.30 నుండి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లు స్వీకరించబడతాయని, పోటీ చేయాలనుకునే అభ్యర్థులు ప్రతిపాదకుడి సాయం మరియు నిర్ణీత రుసుము చెల్లించి నామినేషన్ దాఖలు చేయాలని సూచించారు. అక్టోబర్ 12న స్క్రూటినీ నిర్వహించి సాయంత్రం 5 గంటలకు చెల్లుబాటు అయ్యే నామినేషన్ల జాబితా ప్రకటించబడుతుంది. అక్టోబర్ 13వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లపై అప్పీల్ చేసుకోవడానికి అవకాశం కల్పించబడుతుంది. వచ్చే అప్పీలు అక్టోబర్ 14న పరిష్కరించబడతాయి. అక్టోబర్ 15 సాయంత్రం 3 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణ జరుగుతుంది మరియు అదే రోజున పోటీదారుల తుది జాబితా విడుదల అవుతుంది. అక్టోబర్ 23న ఎన్నికలు నిర్వహించి, నవంబర్ 11న ఓట్ల లెక్కింపు చేసి ఫలితాలు ప్రకటించబడతాయని కలెక్టర్ తెలిపారు. ఓటర్లు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ వెంట మండల స్పెషల్ ఆఫీసర్ (సాంఘిక సంక్షేమ శాఖ అధికారి), తహసిల్దార్ కార్తీక్ కుమార్, ఎంపీడీవో సత్యపాల్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రాజోలి మండలానికి కాలేజీ మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చిన వారికి ఓటువేయండి

**- కాలేజి సాధన సమితి కన్వీనర్ జి.ఈశ్వరయ్య**



**రాజోలి సూర్య న్యూస్:** ఇది ఎన్నికల వేళ, జడ్పీటీసీ ఎంపీటీసీ ఓట్ల కోసం మా గ్రామాల ప్రజల ఓట్లు అడగడానికి వచ్చే అన్ని రాజకీయ పార్టీలను, వాళ్ళ నాయకత్వాన్ని వాళ్ళు ఎంతటి ఘనులైనా సరే, నిలదీసి తీరుతాం. రాజోలి మండలంలోని 11 గ్రామాల మా ప్రజల బిడ్డల పై చదువుల మౌలిక హక్కు కోసం రాజోలి గ్రామంలో ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలు, పక్కాగా మంజూరు చేస్తామని హామీ ఇవ్వాలి. ఇచ్చి తీరాలి. నాయకులారా తేల్చుకోండిక ! ఇక మేమైతే వదిలేది లేదు. ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలు మంజూరు అయ్యేదాకా మేం మా పంథం వీడమని పోరాటం ఆపమని సవినయంగా మనవి చేస్తూ, రాజోలి మండల ప్రజల గ్రామాల ఓట్లను అడగడానికి వచ్చే నాయకులను కాలేజి మంజూరు చేయించాలని చెప్పే, ప్రజలను చైతన్యవంతం చేయడానికి 3000 కరపత్రాలను కాలేజీ సాధన సమితి వారము మేము తయారు చేయించి అన్ని గ్రామాలలో పంపిణీ చేయదలచినాము. మండలంలోని 11 గ్రామాల్లో ఉన్నటువంటి ప్రతి ఓటరు కూడ మీ దగ్గరకు ఓటు అడగడానికి , ఎంపీటీసీ, జెడ్పిటిసి, సర్పంచు ఎన్నికల్లో పోటీకి నిలబడిన అభ్యర్థులు వచ్చినప్పుడు రాజోలి మండలానికి కాలేజి మంజూరు చేయిస్తామని హామీ ఇవ్వాలని గట్టిగా నిలదీయాలి, హామీ తీసుకోవాలి. ఈ సంధర్భంగా కరపత్రాలను ఈరోజు గురువారం ఉదయం 10.30 మండల వనరుల కేంద్రం ఆవరణ నందువిడుదల చేశారు ఈ కార్యక్రమం లో సాధన సమితి కన్వీనర్ గాజుల ఈశ్వరయ్య ఆధ్వర్యంలోకామర్తి నాగరాజు,2). రాజు, 3). రేపల్లె రాజేష్, 4). సానే పరశురాముడు, 5). సర్ల చిన్న రాజు,6).గట్టు భీమన్న, 7). గడిగే రాముడు, 8). మాదిగుండు రాజేష్, 9). బత్తలి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు

## కోర్టు తీర్పు బాధాకరం



**కోస్గి సూర్య న్యూస్:** బీసీ కులాలకు సంబంధించిన 42 శాతం రిజర్వేషన్స్ పై రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానంస్టే విధించడం బాధాకరమని ఉమ్మడి పాలమూరు జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బీసీ సంఘం సీనియర్ నాయకులు చందనగారి వేణుగోపాల్ ముదిరాజ్ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ 42 శాతం రిజర్వేషన్లకు అన్ని విధాల వెనుకబడిన బీసీకులాల వారు అర్హులని ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న రిజర్వేషన్స్ పై కొందరు అగ్రవర్ణాల వారు కోర్టుకు వెళ్లడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు జరిగే వరకు పోరాటం చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. 42 శాతం రిజర్వేషన్ సాధించేవరకు రాష్ట్రంలోని బీసీల అందరితో కలిసి పోరాటం సాగుతుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో కొడంగల్ తాలూకా బీసీ సంఘం అధ్యక్షులు బసవరాజు యాదవ్, బీసీ సంఘం నేతలు బాలకృష్ణ గౌడ్, వెంకటేష్, కాశి ,రమేష్ తదితరులు పాల్గొన్నారు

## పిడుగు పడి మృతి చెందిన మహిళ కుటుంబాన్ని పరామర్శించిన నామాజీ



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్యన్యూస్:** నారాయణపేట జిల్లా కేంద్రంలోని పళ్ల బురుజు ప్రాంతానికి చెందిన కందుకూరి పద్మ పట్టణ పరిధిలో గురువారం సాయంత్రం పిడుగు పాడి మహిళ మృతి చెందింది. విషయం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం సభ్యుడు నాగురావు నామాజీ మృతదేహాన్ని సందర్శించి సంతాపం తెలిపారు. బాధితకుటుంబ సభ్యులను ఓదార్చారు. మృతురాలి కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

## ఎంపీటీసీగా నామినేషన్ దాఖలు చేసిన చంద్రశేఖర్ రెడ్డి



**మల్దకల్ సూర్య న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని తాటికుంట గ్రామానికి చెందిన చంద్రశేఖర్ రెడ్డి ఎంపీటీసీగా గురువారం తన నామినేషన్ దాఖలు చేశారు. తాటికుంట మండల ప్రాదేశిక నియోజకవర్గం నుండి నామినేషన్ వేసినట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్లు రాలేదు



**తెలకపల్లి సూర్య న్యూస్ :** తెలకపల్లిమండల కేంద్రంలోని గురువారం చేపట్టిన ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు ఎలాంటి నామినేషన్స్ రాలేదని ఎన్నికల నిర్వహణ అధికారి శ్రీనివాసులు తెలిపారు, జడ్పీటీసీ కోసం ఎంపీడీఓ కార్యాలయం లోను, ఎంపీటీసీ నామినేషన్ స్వీకరణ కోసం ఉన్నత పాఠశాల లో ఏర్పాటు చేశారు, సాయంత్రం వరకు ఆయా చోట్ల ఎలాంటి నామినేషన్లు రాలేదని ఎన్నికల నిర్వహణ అధికారి తెలిపారు.

## బిజెపి నాయకులపై కేసు కొట్టివేత

**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్:** బిజెపి రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం సభ్యుడు నాగు రావు నామాజీ ఇతర 13 మంది బిజెపి నాయకులపై 2019లో నమోదు చేసిన కేసును మంగళవారం కొడంగల్ జడ్జి కొట్టి వేశారు.అప్పుడు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిగా కొడంగల్ నుంచి పోటీ చేసిన నాగు రావు నామాజీ ఇతర నాయకులు ఎన్నికల నిబంధనలు అతిక్రమించారని అధికారులు కేసులు నమోదు చేశారు. వాదోపవాదాలు విన్న జడ్జి కేసును కొట్టివెస్తు తీర్పు చెప్పారు.

## కుంటలు తలపిస్తున్న గుంతలు



**తెలకపల్లి సూర్య న్యూస్ :** మండల కేంద్రం బస్టాండ్ ఎదురుగా పర్వతాపూర్ గ్రామానికి వెళ్లే అడ్డదారిలో ఏర్పడిన గుంతలు కుంటలను తలపిస్తున్నాయి, భారీ వర్షాల కారణంగా నాలుగు నెలలుగా నీటి గుంతల్లో వాహనదారులు, పాదచారులు రాక పోకలకు తీవ్ర అవస్థలకు గురవుతున్నారు, రహదారి(వీధి ) వెంట గుంతలలో మొరం తరలించి పూడ్చాలని పంచాయతీ అధికారులకు స్థానికులు ఎన్నిసార్లు మొరపెట్టు కుంటున్నా అధికారులకు మాత్రం చీమకు ట్టినట్టైనా లేక పోవడం శోచనీయంగా మారిందని, సమస్యను పెడ చెవిన పెట్టిన అధికారుల తీరుపై ప్రజల తీవ్ర విమర్శలు చేస్తున్నారు, ఇప్పటికైనా అధికారులు తక్షణమే స్పందించి వీధి వెంట ఏర్పడిన గుంతలను పూడ్చి వేసి రాక పోకల ఇబ్బందులను తొలగించి ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## డిజిపినీ కలిసిన పేట ఎస్పి వినీత్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్:** నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం గురువారం డీజీపీ ప్రధాన కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర డిజిపి బి. శివధర్ రెడ్డి పూల మొక్క అందించి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా డీజీపీ నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ వినీత్ కు శుభాకాం క్షలు తెలియజేసి, జిల్లా పోలీసింగ్ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని సూచించారు.ఈ సందర్భంగా ఎస్పీ వినీత్ స్పందిస్తూ నారా యణపేట జిల్లా ప్రజల భద్రత, మహిళా రక్షణ, సైబర్ నేరాల నియంత్రణ, సాంకే తికత ఆధారిత పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారించను న్నట్లు తెలిపారు.

## ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల్లో ముదిరాజులంత పాల్గొందాం

### - పేట ముదిరాజ్ సంఘం తీర్మానం



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్:** ఆర్ఎస్ఎస్ ఏర్పడి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ నెల 11న శనివారం రోజు జరిగే ఆర్ఎస్ఎస్ పద సంచలన కార్యక్రమంలో పట్టణంలోని ముదిరాజు లంత పాల్గొనాలని పట్టణ ముదిరాజ్ సంఘం నిర్ణయించింది. ఆ కార్యక్రమంలో ప్రతి ఒక్క ముదిరాజు కూడా పాల్గొనాలని కోరారు.ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షు లు సరాఫ్ నాగరాజు పట్టణ అధ్యక్షులు మిర్చి వెంకటయ్య పట్టణ ఉపాధ్యక్షులు పల్లా వెంకట రాములు ప్రధాన కార్యదర్శి మల్లేష మాజీ ముదిరాజ్ సంఘ అధ్యక్షులు గురు మేస్త్రి గారు కాకర్ల భీమయ్య వార్డు అధ్యక్షులు రాజు బోకుల రాజు జనార్ధన్ లక్ష్మణ్ గోవింద్ గిరి తదితరులు పాల్గొన్నారు.

## నాగర్‌కర్నూల్ జిల్లాకు చేరుకున్న స్థానిక సంస్థల ఎన్నికల సాధారణ పరిశీలకులు శ్రీవత్స కోట

**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** స్థానిక ఎన్నికల నేపథ్యంలో నాగర్‌కర్నూల్ జిల్లాకు సాధారణ పరిశీలకులు శ్రీవత్స కోట ఐఏఎస్, జిల్లాకు చేరుకున్నారు. వారికి స్థానిక గురువారం కలెక్టరేట్ కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, అదనపు కలెక్టర్ దేవ సహాయం పుష్ప గుచ్ఛంతో స్వాగతం పలికారు. వారు ఇరువురి తో నాగర్ కర్నూల్ జిల్లాలో స్థానిక సంస్థల్లో పోటీ చేసే అభ్యర్థుల,ఎన్నికల విధానాన్ని తెలుసుకోనున్నారు. జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలపై తీసుకున్న చర్యలపై ఈ సందర్భంగా ఆయన ఆరా తీశారు. జిల్లా పంచాయతీ అధికారి శ్రీరాములు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు

## పిడుగు పడి మహిళా మృతి

### - పరామర్శించిన ఎమ్మెల్యే



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** నారాయణపేట జిల్లా కేంద్రం పట్టణ పరిధిలో గురువారం సాయంత్రం పిడుగు పాడి మహిళ మృతి చెందింది. వ్యవ సాయ పనులు చేస్తుండగా సాయంత్రం పిడుగు పాటుకు పట్టణానికి చెందిన పద్మ(35) అక్కడికక్కడే మృతి చెందింది.విషయం తెలుసుకున్న నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్నిక రెడ్డి మృతదేహాన్ని సందర్శించి సంతాపం తెలిపారు. బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చారు. మృతురాలి కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు

## టీచర్ వేణుగోపాల్‌ను పరామర్శించిన అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు



**అలంపూర్ సూర్యన్యూస్:** గురువారం కర్నూల్ జిల్లా కేంద్రంలోని రేణుక హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న అలంపూర్ నియోజకవర్గ ఉండవెల్లి మండల కేంద్రానికి చెందిన టీచర్ వేణుగోపాల్ యాక్సిడెంట్లో కాలు విరిగి చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే హాస్పిటల్ వెల్లి టీచర్ వేణుగోపాల్‌ను పరామర్శించి వైద్యులకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఎమ్మెల్యేతో పాటుబిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## ఉచితంగా వేరుశనగ విత్తనాల పంపిణీ



**నవాబుపేట్ సూర్య న్యూస్:** పాలమూరు వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ పరస్పర సహాయ సహకార సంఘం ప్రవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో,మండల వ్యవసాయ అధికారి కృష్ణ కిషోర్ మండల పరిధిలోని రుద్రారం రైతు వేదికలో గురువారం ఉచితంగా వేరుశనగ విత్తనాలను రైతులకు అందించడం జరిగింది.ఈ సందర్భంగా ఎంఏఓ కృష్ణ కిషోర్ మాట్లాడుతూ..ఈ విత్తనాలను పాలమూరు వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ పరస్పర సహాయ సహకార సంఘం ప్రవేట్ లిమిటెడ్ లో మండల వ్యాప్తంగా సభ్యత్వమున్న 672మంది రైతులకు,674క్వింటాలు అందించడం జరుగుతుందని,దీని ముఖ్య ఉద్దేశం నాణ్యమైన వేరుశనగ ఉత్పత్తులను తయారు చేయడమని,ఇప్పుడు అందిస్తున్న ఈ విత్తనాలను రైతులు సాగు చేసి,ఉత్పత్తి అయిన విత్తనాలను భవిష్యత్తులో దేశవ్యాప్తంగా అవసరమున్న రైతులకు అందించుటకై దీని ముఖ్య ఉద్దేశమని, దీని ద్వారా భవిష్యత్తులో నాణ్యమైన వేరుశనగను ఉపయోగంలోకి తీసుకురా వడం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ మణికంఠ,సంఘం సభ్యులు పల్లెగడ్డ రాములు, కామారం హరిపటేల్,నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మద్దూరు ఘటనపై జాతీయ ఎస్టీ కమిషన్‌కు ఫిర్యాదు

### - నిజానిజాలు తెలచాలని బిజెపి ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు రవి నాయక్ వినతి

**మద్దూరు సూర్య న్యూస్ :** కొడంగల్ అసెంబ్లీ, మద్దూరు మండలం,బోడ మర్రిగడ్డ తండా కు చెందిన గిరిజన బిడ్డ రమేష్ నాయక్ సూసైడ్ నోట్ రాసి మిస్సింగ్ అయిన ఘటనపై గురువారం బిజెపి ఎస్టీ మిర్చా రాష్ట్ర అధ్యక్షుడు నేనావత్ రవి నాయక్ గురువారం జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు హుస్సేన్ నాయక్ కు ఫిర్యాదు చేశారు.రమేష్ నాయక్ కనిపించకుండా పోయి నేటికి 16 రోజుల కావస్తున్నా అధికారులు స్పందించడం లేదని ఈ ఘటనపై తీవ్రఆందోళన వ్యక్తంచేశారు. మిస్సింగ్ అయిన రమేష్ నాయక్ఆచూకీ తక్షణమే వెలికితీయాలని, జిహాదీ ఉగ్ర ముఠా సభ్యులు తాజుద్దీన్, యాసిన్ వంటి వ్యక్తులను పోలీసులు అరెస్టు చేసి కఠినమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారుముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనుచరులు, జిహాదీల అరాచకాలకు ప్రభుత్వం సమాధానం చెప్పాలని కోరారు. గిరిజన సమాజ భద్రత, న్యాయం కోసం బిజెపి ఎస్టీ మోర్చా నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని రవి నాయక్ ఆయన స్పష్టం చేశారు.

## భవిత కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్



**మహబూబ్‌నగర్, సూర్యప్రతినిధి:** ప్రత్యేక అవసరాలు గల పిల్లల కోసం జడ్చర్ల లో ఏర్పాటు చేసిన భవిత కేంద్రంను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. భవిత కేంద్రంలో పిల్లలకు అందిస్తున్న ఫిజియో థెరపీ,స్పీచ్ థెరపీ విధానం పరిశీలించారు. నిర్మాణంలో ఉన్న టాయిలెట్ పరిశీలించి వెళ్లేందుకు భవనం నుండి దారి ఏర్పాటు చేయాలని సూచించారు.మండల విద్యాధికారి మంజుల తదితరులు ఉన్నారు

## మధ్యాహ్న భోజనంలో నాణ్యత పాటించాలి : ఎంఈఓ



**కృష్ణ సూర్య న్యూస్ :** విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనంలో తప్పక నాణ్యత ప్రమాణాలు పాటించాలని మండల విద్యాశాఖాధికారి నిజాముద్దీన్ సూచించారు. గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలను మండల విద్యాధికారి నిజాముద్దీన్ ,పీఆర్టీయుటీఎస్ జిల్లా అధ్యక్షులు జనార్దన్ రెడ్డితో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజన అమలు తీరును పరిశీలించి, భోజననాణ్యతను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వారు మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత తప్పక పాటించి పరిశుభ్రమైన, నాణ్యమైన బియ్యం,ఆహార పదార్థాలతో భోజనాన్ని రుచిగా వండాలని వంటనిర్వాహకులకు పలు సూచనలు సలహాలు సూచించారు. అదేవిధంగా గదిలో భద్రపరిచి బియ్యాన్ని,ఆహార పదార్థాల వాటి నాణ్యతలతో పాటు వంట గది పరిసరాలను పరిశీలించారు. ఆనంతరం చిన్నారి విద్యార్థులతో కలిసి భోజనం చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.తాయప్ప, పీర్టీయుటిఎస్ మండల అధ్యక్షులు ఢీ శేఖర్, గౌరవ అధ్యక్షులు నల్లే శివరాజ్, ప్రధాన కార్యదర్శి యంఆర్ అజయ్, సీఆర్పీ అమీన్ రెడ్డి, ఉపాధ్యాయు బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటు గురించి సర్వే చేసిన అడిషనల్ ఎస్పి వెంకటేశ్వర్లు



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ సిగ్నల్స్ హైదరాబాద్ తరహాలో ఏర్పాటు చేసేందుకు గాను ఎక్కడెక్కడ ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయాలి అనే దానిమీద నాగర్ కర్నూల్ అడిషనల్ ఎస్పీ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నాగర్‌కర్నూల్ సిఐ అశోక్ రెడ్డి మరియు ట్రాఫిక్ ఆర్ఎస్ఐ కళ్యాణ్‌తో కలిసి గురువారం నాగర్‌కర్నూల్ టౌన్‌లో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ట్రాఫిక్‌లో పురోగతి సాధించడానికి గాను సిగ్నల్ ఏర్పాటు గురించి సర్వేను చేసి జిల్లాలో కొన్ని ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేసే ఏరియాలను గుర్తించడం జరిగింది వాటిలో శ్రీపురం రోడ్ గవర్నమెంట్ హాస్పిటల్, బస్టాండ్, నాగనూల్, ఇంకా కొన్ని ఏరియాలను పరిశీలించారు

## 13న ఉద్యోగ మేళ

**మహబూబ్‌నగర్ సూర్యన్యూస్:** ఎన్టీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల(అటానమస్), మహబూబ్నగర్ లో టి యస్ కెసి వారి ఆధ్వర్యంలో గ్రాడ్ గురు ఈడిటెక్ వారి సహకారంతో ఎన్టీఆర్ ప్రభుత్వ కళాశాలలో ఉద్యోగ మేళ నిర్వహిస్తున్నట్టు ప్రిన్సిపల్ ప్రొఫెసర్. వి.రాజేంద్రప్రసాద్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ ఉద్యోగమేలకు ఏదైనాడిగ్రీ కలిగివుండి 2022-2025 సంవత్సరంలో ఉత్తీర్ణులు అయినవారు మరియు డిగ్రీ చివరి సంవత్సరం చదువుతున్న అందరూ విద్యార్థులు కూడా అర్హులని పేర్కొన్నారులి.ఆసక్తి గల అభ్యర్థులు సదవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు.

# సాంకేతిక విద్యలో నైపుణ్యం సాధించాలి, అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్‌ను పరిశీలించిన కలెక్టర్



**కల్వకుర్తి సూర్య న్యూస్:** సాంకేతిక విద్యలో నైపుణ్యం సాధించడం ద్వారా ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో విస్తృతమైన ఉద్యోగ అవకాశాలు పొందవచ్చని, విద్యార్థులకు నూతన పరికరాలను అందుబాటులోకి తీసుకురావాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. గురువారం కల్వకుర్తి పట్టణ కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేసిన అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సెంటర్‌లో శిక్షణ పొందుతున్న విద్యార్థులు, ఫ్యాకల్టీ సభ్యులతో మాట్లాడారు. ప్రస్తుతం ఏటీసీ సెంటర్‌లో ఎంత మంది విద్యార్థులు శిక్షణ పొందుతున్నారో, ఏఏ కోర్సులు అందిస్తున్నారో, విద్యార్థులకు అవసరమైన సదుపాయాలు సమృద్ధిగా ఉన్నాయా అనే విషయాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. తరగతి గదులను పరిశీలించి, ప్రిన్సిపల్ తో వివరాలను అడిగి తెలుసుకున్నారు, ఈ సెంటర్‌లో మోటర్ వెహికల్, డీజిల్ అండ్ పెట్రోల్, సిఎన్జి ఎలక్ట్రానిక్ వంటి వాహనాల రిపేరింగ్ నైపుణ్య శిక్షణ వంటి తరగతులు అందించేందుకు కొత్తగా ఏర్పాటు చేసిన పరికరాలను విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని కలెక్టర్ సూచించారు. కంప్యూటర్ హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్, ఆటోమేషన్, ఎలక్ట్రానిక్స్, 3%ణ% ప్రింటింగ్, డ్రోన్ టెక్నాలజీ వంటి ఆరు రకాల విభాగాల్లో శిక్షణ అందిస్తున్నారు. కలెక్టర్ సెంటర్‌లోని ల్యాబ్‌లు, పరికరాలు, ప్రాజెక్ట్ మోడళ్లు, విద్యార్థుల పనితీరును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే రోజులు పూర్తిగా టెక్నాలజీ ఆధారంగా మారిపోతున్నాయని, ఈ నేపథ్యంలో సాంకేతిక విద్య చాలా కీలకమని చెప్పారు. డిగ్రీ లేదా ఇతర విద్యార్హతలతో పాటు టెక్నికల్ నైపుణ్యాలు నేర్చుకుంటే ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో విస్తృతమైన ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని సూచించారు. విద్యార్థులు శ్రద్ధగా, క్రమశిక్షణతో శిక్షణ పూర్తి చేయాలని, నేర్చుకున్న నైపుణ్యాలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. సాంకేతిక విద్య ద్వారా స్వయం ఉపాధి అవకాశాలు కూడా విస్తరించాయని, విద్యార్థులు కేవలం ఉద్యోగాల కోసం కాకుండా కొత్త ఆవిష్కరణలు చేసేందుకు, స్వయంఉపాధి యజమానులుగా ఎదగాలనే ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవాలని ఆయన ప్రోత్సహించారు. అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్‌లు గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు ఆధునిక సాంకేతిక విద్యను చేరువ చేస్తున్నాయని కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ జయమ్మ, కల్వకుర్తి తహసిల్దార్ ఇబ్రహీం, ఏటీసీ కోఆర్డినేటర్, ఫ్యాకల్టీ సభ్యులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

# ఎస్ఎల్‌బిసి విద్యుత్ కేంద్రంలో మరో మారు సాంకేతిక లోపం

## - మూడుసార్లు సాంకేతిక లోపంతో నిలిచిపోయిన పనులు



**అచ్చంపేట సూర్య న్యూస్:** అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండల పరిధిలోగల శ్రీశైలం ఎడమ గట్టు విద్యుత్ కేంద్రంలో మరో మరో సాంకేతిక సమస్య తరలించింది. గత నాలుగు సంవత్సరాల అనంతరం తిరిగి 4 యూనిట్లో పనులు ప్రారంభించబోగా మరోసారి సాంకేతిక సమస్యతో ఉత్పత్తిని నిలిచిపోయింది. ఈ విషయాన్ని అధికారులు గోపికంగా ఉండడంతో జాగ్రత్త పడుతూనాలుగో యూనిట్లు పునరుద్ధరించేందుకు కొంత సమయం పడుతుందని జనుకో ఇంజనీర్లు లోపాల పై చర్చించారు. 2020 ఆగస్టు 20న షార్ట్ సర్క్యూట్ తో అగ్నిప్రమాదం సంబంధించి 4 యూనిట్ పూర్తిగా కాలిపోయి 9 మంది ప్రాణాలు కోల్పోవడంతో పాటు కోట్లాది ఆస్తి నష్టం జరిగింది. అనంతరం ఢిల్లీకి చెందిన వాయిత్ ఇంజనీర్ కంపెనీ ఈ యూనిట్ మరమ్మత్తు పనులు చేపట్టింది. యూనిట్‌పనులు ప్రారంభించబోగా మరోమారు సాంకేతిక లోపంతో నిలిచిపోయింది దీంతో విద్యుత్ ఉత్పత్తి నిలిచిపోయింది. 2021 సెప్టెంబర్ లో పనులు ప్రారంభించి 2023 జులై నాటికి పూర్తిచేసి గత ఏడాది తిరిగి మరమ్మత్తు పనులు ప్రారంభించి చైనా నుంచి తెప్పించిన షట్టర్ బాల్స్‌ను బిగించారు ఈఏడాది పాటు మరమ్మత్తులు కొనసాగుగా విజయదశమి రోజున రాత్రిపూట పూజలు నిర్వహించి పనులు ప్రారంభించారు. కొన్ని గంటలు తిరగకుండానే సాంకేతిక సమస్యలతో విద్యుత్ ఉత్పత్తి నిలిచిపోయింది షట్టర్ మొరాయించడంతో తిరిగి సమస్య మొదటికి వచ్చింది.

# విద్యార్థినులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి

## - జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్ నగర్, సూర్య ప్రతినిధి:** తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల బాలికల జూనియర్ కళాశాలలో చదివే విద్యార్థినులకు నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. గురువారం జడ్చర్ల మండలంలోని కోడుగల్ జిల్లాకలెక్టర్ విజయేందిర బోయి తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల బాలికల జూనియర్ కళాశాలను తనిఖీ చేశారు. మధ్యాహ్నం భోజనం పరిశీలించారు. మధ్యాహ్న భోజనం అన్నంలో కొద్దిగా వడ్ల గింజ మెరికలు ఉండడం గమనించి ఆగ్రహం వ్యక్తం చేశారు.బియ్యంను మంచి కడిగి వండి, విద్యార్థులకు మంచి రుచికరమైన భోజనం అందించాలన్నారు.కళాశాలలో ఫుడ్ కమిటీ బోజన నాణ్యత పరిశీలించాలని సూచించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించ కుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్యలో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్, కౌకుంట్ల, మిడ్జిల్, జడ్చర్ల, రాజాపూర్, మూసాపేట
వనపర్తి జిల్లా : వనపర్తి, రూరల్, కొత్తకోట, అమరచింత, పాన్‌గల్, ఖిల్లఘణపురం,
నాగర్‌కర్నూల్ జిల్లా : అమ్రాబాద్, పదర, బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట,
జోగులాంబగద్వాల జిల్లా : ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, గట్టు, మానోపాడు

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757